LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్‌రైతు

D.R. UTTHAMA
DAYS INN
డి.ఆర్. ఉత్తమాలో విందుల పసందు

- ప్రతి సోమ, గురు, శనివారాల్లో వివిధ రకాల శాకాహార రుచుల సమ్మేళనంతో బఫే డిన్నర్ - 7.30 నుంచి 10.30 గంటల వరకు కేవలం 99 రూపాయలకే.
- ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బర్త్‌డే, సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్‌తో - కేవలం 85 రూపాయలకే.

టేబుల్‌ను ముందుగానే రిజర్వ్ చేసుకోండి.

Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 72 సంచిక : 30 20.7.2001 శుక్రవారం 16 పేజీలు వెలిప్రతి : రూ.2.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

## పూర్తిగా తుడిచిపెట్టుకపోయే ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న తెలుగుదేశం పార్టీకి ...

# చావుతప్పి కన్ను లొట్టబోయింది!

22 జిల్లాలలో జరిగిన జిప, మండలాల ఎన్నికలు తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వాల పట్ల తమ అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేయడానికి ప్రజలకు దొరికిన సదవకాశంగా పరిణమించాయి. చంద్రబాబు పని తీరు తమకేమాత్రం నచ్చలేదని స్పష్టంగా, కుండబ్రద్దలు కొట్టినట్లు తేల్చి చెప్పారు ఓటర్లు.

ఇవి కేవలం స్థానిక ఎన్నికలు; సాంకేతికంగాచూస్తే వీటికి ప్రభుత్వానికి లంకె లేదు; కాని పార్టి గుర్తులపై ఓటు చేసే అవకాశం ప్రజలకు లభించడం వల్ల ఈ ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ఒక రెఫరెండం వలె మారిపోయాయి.

అందులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీటిని స్థానికంగా చూడలేదు. సాధారణ ఎన్నికల తరహాలో రాష్ట్ర వ్యాప్త ప్రచారం నిర్వహించారు.

**ముఖ్యమంత్రి ఎంత మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా, ప్రజలు తన ప్రభుత్వాన్ని తిరస్కరించారన్న నిజం దాయలేరు!**

అన్నీ తానై తిరిగాడు. తన మంత్రులందరినీ, పార్టి యంత్రాంగం సమస్తాన్ని కదిలించారు. అన్ని పార్టిల కంటే ముందుగా అభ్యర్థుల జాబితాను, ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి అభ్యర్థికీ ధనలోపం ఎదురు కాకుండా కోట్లాది రూపాయలు క్రుమ్మరించారు. ఓట్లకు వెలకట్టి నోట్లు పంచారు. కర్నూలు, అనంతపురం వంటి జిల్లాలలో ఫ్యాక్షన్ నేతలకు పూర్తి స్వాతంత్ర్యం సమకూర్చి, దౌర్జన్యాలను ప్రేరేపించి, ప్రతిపక్ష అభ్యర్థులు నామినేషన్లు సైతం దాఖలు చేయలేని భయానక వాతావరణం సృష్టించారు.

ఒక రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలతో ఇంతగా తాదాత్మ్యం చెందడం గతంలో ఎప్పుడూ జరగలేదు. ప్రచారంలోనూ చంద్రబాబు స్థానిక అంశాలకు పరిమితం కాలేదు. విద్యుత్ రేట్లు, ప్రపంచ బ్యాంకు అప్పులు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి ప్రణాళికలు ప్రజల సమక్షంలో చర్చకు ప్రేరేపించారాయన. ఇవన్నీ శాసనపర, విధానపర అంశాలు. గెల్చే జిప, మండల ఛేర్మన్లకు వీటితో ప్రమేయమే లేదు.

ఆయన చేసిన ఈ తప్పు, చూపిన అత్యుత్సాహం, ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం - ఇప్పుడు ఆయన మెడకు పామై చుట్టుకున్నాయి. ఈ ఎన్నికల్లో కేవలం 10 జిల్లాలలో మాత్రమే తెలుగుదేశం పార్టి జిప ఛేర్మన్ పదవి గెల్చుకోగల మెజారిటీ స్థానాలు సాధించింది. అది సైతం బొటాబొటి ఆధిక్యత మాత్రమే. తెలుగుదేశం కంచుకోటగా భావించే తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, అనంతపురం వంటి జిల్లాలలో రెండు లేదా మూడు స్థానాలు మాత్రమే అధికంగా పొందగల్గింది తెలుగుదేశం పార్టి! స్వయాన ముఖ్యమంత్రి స్వంత జిల్లా అయిన చిత్తూరులో ఓటమి చవిచూచింది.

స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం
తొరవ 8ప పేజీలో

## కృతజ్ఞతాభివందనములు

పాతిక సంవత్సరాలుగా పదవులతో సంబంధం లేకుండా మా కుటుంబం పాదలకూరు మండల అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా మా కుటుంబం నుండి ముగ్గురిని ఎమ్మీటిసి, జడ్పిటిసి ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెల్పించి చరిత్ర సృష్టించిన పాదలకూరు మండల ప్రజలకు మా కృతజ్ఞతాభివందనములు తెలుపుకుంటున్నాము. మీరిచ్చిన ప్రోత్సాహం మరువలేనిది. మీకు మా కుటుంబం జీవితాంతం ఋణపడి వుంటుంది. ఈ ఘన విజయానికి కారకులైన కాంగ్రెస్ కార్యకర్తలకు, స్థానిక నాయకులకు మరియు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, భవిష్యత్తులో కూడ మమ్మల్ని యిదే విధంగా ఆదరించగలరని కోరుకుంటూ, ప్రతిఒక్కరికీ ఎల్లవేళలా అందుబాటులో వుంటామని మనవి చేసుకుంటున్నాము.


రావుల అంకయ్య గౌడ్
పాదలకూరు జడ్పీటిసి సభ్యుడు


శ్రీమతి రావుల అంకమ్మ గౌడ్
పాదలకూరు ఎమ్మీటిసి సభ్యురాలు


రావుల దశరథరామయ్య గౌడ్
బిరదవోలు ఎమ్మీటిసి సభ్యుడు

# ఇది గెలుపు కాదు - గాంధర్వ వివాహం!

కాంగ్రెస్ వాదులను గంధర్వులు, దేవతలతో పోల్చడం మా వుద్దేశ్యం కానే కాదు; కాని నెల్లూరు జిల్లా ఓటర్లు కాంగ్రెస్‌కు, జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికాంతతో గాంధర్వ వివాహం జరిపించారనడం నిజం. కాంగ్రెస్ పార్టి నాకి పదవి వద్దు మొర్రో అని మొరా యించింది; అయినా ఓటర్లు వినలేదు, బలవంతంగా తాళి కట్టించేశారు, జిల్లాలో, ఆ మాటకొస్తే రాష్ట్రంలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని పోల్చడానికి ఇంతకంటే సహేతుక ఉపమానం మరేదీ తోచడం లేదు.

ఒక్క, నేదురుమల్లి జనార్దనరెడ్డికి తప్ప జిల్లాలో మరే కాంగ్రెస్ వాదికీ ఈ ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకం లేదు. ఆనం సోదరులు, మేకపాటి చంద్రశేఖర రెడ్డి, బొల్లినేని కృష్ణయ్యలు మాత్రం తమ తమ స్వంత రాజకీయ అవసరాలు, ఆకాంక్షలతో స్థానిక పోరాటానికి సన్నద్ధ మైన మాట నిజం కాని - వారిలో కూడా ఛైర్మన్ కొలువు గెల్చుకోగలమన్న విశ్వాసం కన్పించలేదు. తతిమా నియో జకవర్గ కాంగ్రెస్ నేతలందరూ పార్టిని, ఎన్నికలను గాలికి వదిలేసి తిరిగారు. నామ్‌కే వాస్తే అభ్యర్థులను నిలబెట్టడం తప్ప ఒట్లడిగిన పాపాన పోలేదు. అయినా ఆయా స్థానాలలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గెల్చారంటే - ఇది ఓటర్లే జరిపించిన గాంధర్వ వివాహం కాక మరేమౌతుంది?

### వెచ్చలందరి పొగరు అణిగింది!

రాజకీయాలలో తమది అగ్రాసనం, తమ రాజ్యాలలో తాము చేసిందే శాసనం, గీచిందే గిరి అని విర్రవీగే వారందరికీ గట్టిగా బుద్ధి చెప్పడం - ఈ ఎన్నికలలో మరొక విశేషం. వారు వీరనే తేడా ఎంత మాత్రం చూపలేదు; అందరి మీదులపైనా ఓటు బెత్తం వాతలు పడ్డాయి.

జిల్లా మంత్రి ఆదాల ప్రభాకర రెడ్డితో మొత్తం ఏడుగురు తెలుగుదేశం శాసనసభ్యులూ - తమ తమ నియోజక వర్గాలలో కీలక మండలాలు, జిప స్థానాలు కోల్పోయారు, అల్లూరు జిప స్థానం, మండలం రెండూ నష్టపోయి పరాజయం అంటే ఎట్లా వుంటుందో

## జమీన్‌రైతు జోస్యం మళ్లీ ఫలించింది!

స్థానిక సంస్థల ఎన్నికల్లో జమీన్‌రైతు జోస్యం నిజమైంది. జిల్లాలో కాంగ్రెస్ జయభేరి మ్రోగిం చింది. దాదాపు 24స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు అవకాశం కన్పడుతున్నదని; మరొక ఐదారు స్థానాలలో పోటి తీవ్రమైనా మొగ్గు వుండవచ్చునని మేము ప్రకటించిన జాబితాను కాంగ్రెస్ నేతలే విశ్వసించలేదు. తెలుగుదేశం వాదులైతే అవహేళన చేశారు. కాంగ్రెస్ మీద అభిమానంతో అత్యాశ ప్రదర్శిం చామని; ఆ పార్టికి 15కి మించి సీట్లు రావని ఒక సీనియర్ తెలుగుదేశం వాది వ్యాఖ్యానించాడు. అయితే ఈ జాబితా ప్రకటించింది - పోలింగ్ జరిగిపోయిన తర్వాత అన్న విషయం మర్చిపోయారు వారు. ఓట్లు బ్యాలెట్ పెట్టెలలో భద్రపరచిన పిదప ఎవరి గెలుపుకూ పత్రికా వార్తలు ఉపకరించవు కదా? ఈ సూక్ష్మం మరచిపోయి, కౌంటింగ్ జరిగేవరకు మా మీద నిందాపూర్వక ప్రచారం చేశారు అందరూ! వారికి సమాధానం - ఓట్ల లెక్కింపే చెప్పింది. రెండు, మూడు మండలాలలో అనూహ్య పరిణామాలను మినహాయిస్తే, జిల్లా మొత్తం మీద మా అంచనాలకు ఇంచు మించు దగ్గరగా వచ్చాయి ఫలితాలు.

కాంగ్రెస్‌కు23 జిప స్థానాలు ఖాయమని జోస్యం చెప్పాము; ఆ సంఖ్య 25కి పెరిగింది. ఓటర్ల తీరులో మార్పు స్పష్టంగా కన్పిస్తున్నదని; కొన్ని కొన్ని జిప స్థానాలలో ఫలితం దిగ్భ్రమగొల్పేదిగా వుండబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశాము. కోవూరు, గూడూరు, కోట తదితర స్థానాలలో ఫలితం అంతే ఆశ్చర్యకరంగా వెలువ డింది. తెలుగుదేశం నేతలు ఎంతగా ధనపైత్యంతో మిడిసిపడినా, నోట్ల

కొరవ 15వ పేజీలో

దగదర్తిలో వెంకయ్య అనే సాధా రణ కాంగ్రెసీయుడు మండల స్థానానికి పోటి పడితే - పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వలె తన శక్తినంతటినీ పణంగా పెట్టారు మంత్రి. కాని కాలం కలసిరానప్పుడు శ్రీకృష్ణుడంతటి వాడి వేలగాడి బాణం దెబ్బ తప్పించుకోలేక పోయాడన్నది చరిత్ర. అందుకు ఎవరూ అతీతులు కాదు - కాలేరు!

కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కాటం రెడ్డి విష్ణువర్ధనరెడ్డికి ఈ ఎన్నికలు ప్రాణవాయువు వంటివి. వరుసగా రెండు సార్లు ఓటమితో నీరసించి పోయివున్నా డింత కాలం, అయినా ఓర్పుతో, పంటి బిగువుతో నెట్టుకొస్తున్నాడు! ఈ ఎన్నికల్లో విజయంతో ఆయనతోపాటు, కాంగ్రెస్ కార్యకర్తలకు భవిష్యత్ పట్ల ఆశ జనించి వుంటుందనడం నిజం.

### స్వంతవూర్లో సోమిరెడ్డి ఓటమి!

పర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిది మరింత బాధాకర పరాభవం. ఆయన స్వంత వూరు - పెద్ద చెరుకూరు ఎంపిటిసిలో, స్వంత సోదరుడు శ్రీనివాసులురెడ్డిని నిలబెడితే - ఘోరంగా ఓడించారు ఓటర్లు.

మా వూర్లో నేను చెప్తే తప్ప ఎండ కాయదు, వాన కురవదు అన్నంత అహంకారం ప్రతిధ్వనిస్తుంటుంది - ఆయన మాటలలో! ఆ పొగరుతోనే ఇతరులను హేళన చేస్తుండేవాడు - ఉన్న వూరులో నిలువనీడలేని వారికి రాజకీయాలెందుకని! ఇక మంచి అటువంటి పైత్యపు ప్రకోపాలు విన్పించవనుకుంటాము.

### సర్వేపల్లిలో 'చే'జారిన స్థానాలు

సర్వేపల్లి నియోజక వర్గంలోని తోటపల్లిగూడూరు, ముత్తుకూరు స్థానాలు గెల్చుకొని మరొక అడుగు దెబ్బ కొట్టింది

కొరవ 6వ పేజీలో


# కోవూరు నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతాభివందనాలు



శ్రీ నారా చంద్రబాబునాయుడు





స్వర్గీయ ఎన్.టి. రామారావు





స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి

జిల్లా, మండల ప్రాదేశిక ఎన్నికలలో కోవూరు నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు అధిక సంఖ్యలో విజయం చేకూర్చిన ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, భారతీయ జనతాపార్టీ నాయకులకు - కార్యకర్తలకు

కృతజ్ఞతాభివందనాలు, ప్రజల మనిషి, రాష్ట్ర ముఖ్యమంత్రి

## గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి

నాయకత్వాన్ని బలపరుస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించిన ఓటరు మహాశయులకు నమస్సుమాంజలులు తెలుపుతూ ...

### జడ్.పి.టి.సి.ల విజేతలు

1. ఇంద్ల వజ్రమ్మ — విడవలూరు
2. గుడిసె దాసు — కొడవలూరు
3. జి. చంద్రశేఖరయ్య — సంగం
4. ధనలక్ష్మి — బుచ్చిరెడ్డిపాళెం

(కోవూరు-అల్లూరు నియోజకవర్గాలు)

మీ

## నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

శాసన సభ్యులు - కోవూరు



# ఈ ప్రయాస వ్యర్థం!

భారత్, పాకిస్తాన్‌ల మధ్య సయోధ్య సాధించాలని ప్రధాన మంత్రి వాజ్‌పాయి జరిపిన తాజా ప్రయత్నం విఫలమైంది. ఎంతో ప్రచారార్భాటంతో జరిపిన ఆగ్రా శిఖరాగ్ర సమావేశం - ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలను బలపర్చవలసింది పోయి, సమీప భవిష్యత్తులో వాటికి అవకాశమే లేదన్న నిర్వేదాన్ని రేకెత్తించింది.

నిజానికి ఈ సమావేశంతో ఏదో అద్భుతం జరిగిపోతుందన్న ఆశ ఉభయ దేశాల ప్రజలలోనూ కలుగలేదు. ఇద్దరి మధ్య వున్న చారిత్రాత్మక ఘర్షణ నేపథ్యాన్ని, విద్వేషపూరిత మానసిక స్థితిని, అపార్థాల మయమైన శత్రుత్వ వైఖరిని, విశ్వాసరాహిత్యాన్ని పరిగణనలోకి తీసుకొంటే ఇటువంటి శిఖరాగ్ర సమావేశాల ఫలితం ఎట్లా వుంటుందో సులభంగా వూహించుకోవచ్చు. అందువల్లే ఆగ్రా సంరంభం పట్ల రెండు దేశాల ప్రజలలో పెద్దగా ఆశలు మోసులెత్తలేదు; అది విఫలమై నందుకు నిరుత్సాహం ఆవరించనూలేదు.

అర్ధ శతాబ్ధికి పైగా ఆరని అగ్ని గుండంగా వున్న సరిహద్దు సమస్యను పరిష్కరించిన జాతినేతగా చరిత్రలో నిల్చిపోవాలన్న వాజ్‌పాయి వ్యక్తిగత ఆకాంక్షతో జరిగిన సమావేశం ఇది. ఇరాన్ నుంచి చవకగా సహజ వాయువును తరలించి, ప్రపంచంలోనే అతి పెద్ద పెట్రో కెమికల్స్ కాంప్లెక్స్ నిర్మాతగా గుర్తింపు పొందాలన్న రిలయన్స్ అధినేత ధీరూభాయి అంబాని వ్యాపార లక్ష్యం - సమావేశం తేదీలు ముందుకు జరగడానికి ప్రేరేపించింది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కీలక సమస్య - కాశ్మీర్! దేశ విభజన నాటి నుంచి అది రావణ కాష్టం వలె కాలుతూనే వుంది. అచ్చెరువు గొల్పే పరమాద్భుత ప్రకృతి సౌందర్యానికి నెలవైన కాశ్మీర్ లోయను తమ స్వంతం చేసుకోవడానికి పాకిస్తాన్‌లో పెత్తనానికి వచ్చిన ప్రతినేతా ప్రయత్నించడం రివాజు. పాకిస్తాన్ రాజకీయాలను అత్యంత తీవ్రంగా ప్రభావితం చేసే సున్నిత అంశం ఇది. కాశ్మీర్ గురించి ఒక్క తప్పుమాట మాట్లాడినా, ఓటిపలుకు పలికినా పాకిస్తాన్‌లో ప్రభుత్వాలు కుప్పకూలిపోతాయి. 1947 నాటి దురాక్రమణ నుంచి, మొన్నటి కార్గిల్ సమరం వరకు ప్రతి సంఘర్షణకు కీలకం, కారణం కాశ్మీరే! ఆ పచ్చటి లోయలో ఇప్పటికెందరు సైనికులు, మిలిటెంట్లు, అమాయక పౌరుల రక్తం మడుగులు కట్టిందో వర్ణించి చెప్పలేము.

ఉభయ దేశాల మధ్య విద్వేషాలకు కారణభూతమైన కాశ్మీర్ సమస్యకు మార్గాన్వేషణ జరగకుండా ఇద్దరి మధ్య స్నేహ, సయోధ్యలెట్లా సాధ్యం? వాజ్‌పాయికి ఈ విషయం తెలియక పోలేదు. కాని ఏదో చేయాలి, ఏదో సాధించాలి అనే తొందరలో; అంబాని వ్యాపారానికి ఆటంకం తొలగించాలన్న ఆతృతలో ప్రాథమిక చర్చలు సఫలీకృతం కాకమునుపే ముషారఫ్‌కు ఆహ్వానం పంపారాయన. కాశ్మీర్ మిలిటెంట్ సంస్థలు, హరియత్ కాన్ఫరెన్స్‌లతో కేంద్ర ప్రణాళికాభివృద్ధి మండలి అధ్యక్షుడు కె.సి. పంత్ ద్వారా ప్రారంభించిన దౌత్య ప్రయత్నాలు ఒక కొలిక్కి వచ్చిన తర్వాత, క్రింది స్థాయిలో చర్చనీయాంశాలపై అవగాహన ఏర్పర్చుకొని, కాశ్మీర్ సమస్య పరిష్కారానికి స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని, ఆ తర్వాత ముషారఫ్‌కు పిలుపు పంపివుంటే కొంతలో కొంత ఆగ్రా శిఖరాగ్రం సఫలీకృతమై వుండేది. అవేవీ జరగకపోవడంతో, ఇదీ వ్యర్థ ప్రయాస అయ్యింది.

పైపెచ్చు వాజ్‌పాయి ప్రభుత్వంలో, స్వంత పార్టీలో కూడా ఈ సమావేశంపై సదభిప్రాయం లేదు. శివసేన అధినేత బాలథాకరే ముషారఫ్‌పై నిప్పులు చెరిగారు; వారి పార్టీ కేంద్ర మంత్రులు దౌత్య మర్యాదలు ఉల్లంఘించి స్వాగత సత్కారాలు బహిష్కరించారు. ప్రభుత్వం తరఫున సమావేశ సారాంశం ప్రపంచానికి తెలియజేసే బాధ్యత స్వీకరించిన సమాచార మంత్రిణి సుష్మాస్వరాజ్ - కాశ్మీర్ విషయాన్ని కావాలని విస్మరించి ముషారఫ్‌ను రెచ్చగొట్టారు. బిజెపి కడుపులో పాకిస్తాన్ పట్ల పేరుకొని పోయివున్న విషం సమస్తం ఆమె ద్వారా వ్యక్తమైంది.

కేంద్ర హోంమంత్రి ఎల్.కె. అద్వాని దావూద్ ఇబ్రహీం ప్రస్తావన తెచ్చి ముషారఫ్‌ను ఇరుకున పెట్టాలని చూశాడు. మన సైనిక దళాల ప్రధానాధికారి ముషారఫ్‌కు స్వాగతం చెప్పడానికి నిరాకరించాడు. ఆయనకు ప్రత్యామ్నాయంగా

**జమీన్‌రైతు**

వెళ్లిన వైమానిక దళాధికారి దౌత్య మర్యాదల ప్రకారం గౌరవ సూచకంగా సైనిక సెల్యూట్ చేయడానికి మనస్కరించక షేక్ హ్యాండ్‌తో సరిపెట్టాడు. కొన్ని వేల మంది భారత సైనికుల రక్తం స్రవింపజేసిన ముషారఫ్‌కు సెల్యూట్ చేయడం ఏ సైనికాధికారికి సాధ్యం?

స్వంత ఇంటిలోనే ఇన్ని ఆటంకాలు పెట్టుకొని వాజ్‌పాయి చేయగల్గినది ఏముంది? ఈ సమావేశం ద్వారా పాకిస్తాన్‌లో తన సైనిక పాలనకు ప్రజాస్వామ్య గుర్తింపును; కాశ్మీర్ సమస్యపై అంతర్జాతీయ ప్రచారాన్ని ఆశించి వచ్చిన ముషారఫ్ లక్ష్యం మాత్రం నెరవేరింది. భారత ప్రభుత్వ అర్థం లేని ఆతృతను, రాజనీతిజ్ఞతలో పరిణతిలేని తనాన్ని బహుచక్కగా వాడుకొన్నారాయన. అర్ధరాత్రి, చెప్పాపెట్టకుండా పాకిస్తాన్ విమానమెక్కి సంచలనం సృష్టించడం ద్వారా భారత్‌దేశమే తప్పు చేసిందన్న అభిప్రాయం తతిమా దేశాలకూ కల్గేటట్లు ప్రవర్తించాడు.

ముషారఫ్ ఎటువంటి కరడు కట్టిన కసాయి సైనిక మనస్కుడో - వాజ్‌పాయి లాహోర్ బస్ యాత్ర సమయంలో ఒకసారి, కార్గిల్ యుద్ధ వ్యూహంలో మరొకసారి స్పష్టమైంది. అటువంటి సైనిక పాలకుడితో ముందు వెనుకలాలోచించకుండా చర్చలకు తొందర పడి పెద్దతప్పుచేశాడు వాజ్‌పాయి.

సరిహద్దు సమస్య అంత త్వరగా తెమిలేది కాకపోయినా, ఉభయదేశాలను సమంగా పట్టి పీడిస్తున్న పేదరిక నిర్మూలనకు పరస్పర సహకారం సాధించవచ్చునని కూడా ఆశపడ్డాడు వాజ్‌పాయి. తన మాటల చాతుర్యంతో ముషారఫ్‌ను వప్పించి ఉగ్రవాదం రెచ్చగొట్టడం కంటే, దారిద్ర్యం నిర్మూలించడం అందరికీ మంచిదని నచ్చ చెప్పగలనని ఆశించాడు. ఆయన ఆశ అడియాశ అయ్యింది. శిఖరాగ్రం వృధా ప్రయాస అయ్యింది.

* * *

**జమీన్‌రైతు**

20.7.1951

పేజీలు:12 వెల: 0-3-0

## బెంగుళూరు కాంగ్రెస్ మహాసభ

స్వాతంత్ర్య భారతంలో మొట్ట మొదటిసారి ఎన్నికలలో పాల్గొనుటకు సిద్ధపడుతున్న కాంగ్రెస్ ఏమేమి వాగ్దానాలు చేయబోతున్నది. దేశ సమస్యలను ఏవిధంగా పరిష్కరించ బోతున్నది అనే జిజ్ఞాసలో బెంగుళూరు సమావేశం నిర్ణయాలపై ఆశపెట్టుకొన్న జాతీయవాదులలో ఈ వారం నిరుత్సాహమే ప్రబలింది. ఎందుచేతనంటే కాంగ్రెస్ చేసిన నిర్ణయాలు అంతహీనంగా వుండడం చేతకాదు; బెంగుళూరు సమావేశంలో జరుగుతాయని అనుకొన్న నిర్ణయాలు జరగక పోవడమే కారణం.

మూడు రోజులు అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు జరిగాయి. బెంగుళూరు లాల్‌బాగ్ 'ఓపెన్ మహల్'లో కాంగ్రెస్ అధ్యక్షుడు బాబు పురుషోత్తమదాస్ టాండన్ స్వయంగా అధ్యక్ష స్థానంలో వుండి కార్యక్రమం నడిపించాడు. పండిట్ నెహ్రూ కుమార్తె ఇందిరతో కూడా అంతకు ముందు మూడు రోజుల నుండి కార్యవర్గ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చారు. కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా కూడా పాల్గొన్నాడు. కొందరు కేంద్ర ప్రభుత్వ మంత్రులు, అందరు కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

అధ్యక్ష వేదిక మీద మహాత్మ గాంధీ, పండిట్‌నెహ్రూ, సర్దార్ పటేల్ చిత్రములు వుంచారు. ప్రారంభ సమావేశానికి 1500 మంది ప్రేక్షకులు వచ్చి వుంటారు. హాజరు కావడానికి మామూలుగా టిక్కెట్లు పద్ధతే వుంది. ఆనాటి

**50 పైసల క్రితం ధరం**

వుదయమే కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాస్ నగర్ మైదానంపై శోష ప్రజానీకం వందేమాతరం, భారత్‌మాతాకిజై అనే నినాదాల మధ్య వివిధ ప్రవేశ నాయకులు విసమ్రులై వందనం చేస్తుండగా జాతీయపతాకను ఎగురవేశారు.

### కిద్వాయ్ రాజీనామా

కడకు రఫీ అహ్మద్ కిద్వాయ్ కాంగ్రెస్‌కు, మంత్రిత్వానికి గూడా రాజీనామా ఇచ్చాడు. ఆయనతో గూడా పునరావాస మంత్రి అజిత్‌ప్రసాద్ జైన్

కొరవ 14వ పేజీలో

**జనవాణి**

# దండగమారి సర్కార్ స్కూళ్లు

నానాటికి తీసికట్టు నాగంబొట్లు సామెత మాదిరి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు అడుగంటి పోతున్నాయి. ఈ యేడాది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొన్న 10తరగతి విద్యార్థులు నూటికి 30మందే ఉత్తీర్ణులయ్యారు. పక్క రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఉత్తీర్ణత 70శాతముంది. రాష్ట్రంలో పాఠశాలల అభివృద్ధికి కోట్ల రూపాయల్లో వివిధ గ్రాంట్లువిడుదలవుతున్నాయి. వీటి అభివృద్ధికి విద్యాకమిటీ ఛేర్మన్లు అనే కొత్త వ్యవస్థను రూపొందించారు. అయినా ఫలితాలు కానరావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత బాధ్యత ఆ పాఠశాల ఉపాధ్యాయులకు అప్పచెప్పి ఫలితాలు రాకుంటే వారి మీద తగిన చర్యలు తీసుకొంటే పరిస్థితులు మెరుగు పడతాయి.

చెన్నై ఎన్.రామ్మోహన్‌రెడ్డి

## తిరుమల వెళ్లే భక్తులకు ఇక్కట్లు!

తిరుమల తిరుపతి దేవస్థానానికి కోట్ల కొలది ఆదాయం వస్తున్నా భక్తులకు కనీస వసతులు ఏర్పాటు చేయడం లేదు. అలిపిరి రోడ్డు నుండి కాలినడకన కొన్ని వేల మంది భక్తులు మెట్లెక్కుతారు. 3500 మెట్లను ఎక్కను కనీసం నాలుగు గంటల సమయం పడుతుంది. ఈ సమయంలో ఎంతటి ఆరోగ్య

కొరవ 14వ పేజీలో


**శ్రీ సాయి విద్యానగర్ హరనాధపురం | ఇండ్ల ప్లాట్లు అమ్మబడును**

నెల్లూరు టౌన్, ట్రంకురోడ్డు, ఎ.ఆర్.సి. సెంటర్, ఏ.సి. కూరగాయల మార్కెట్‌ల నుండి కేవలం 1 కి.మీ. దూరంలో రత్నం, నారాయణ విద్యాసంస్థలు గల హరనాధపురం 2వ వీధిని ఆనుకొని ప్లాట్లు గలవు. ప్లాట్లకు తూర్పున నారాయణ ఇంజనీరింగ్ కాలేజి, దక్షిణమున 200 ft. నేషనల్ బైపాస్ రోడ్డు మరియు ఇండ్లప్లాట్లు, పడమర గోమతి స్కూల్, మినీ బైపాస్‌రోడ్డు, ఉత్తరమున బిల్డర్స్ పార్కు, నాగసాయి మందిరం (హరనాధపురం) నడుమ • కరెంటు • టెలిఫోన్ • ఓపెన్ డ్రైనేజ • ప్రతిప్లాటుకు ఇరువైపులా పచ్చని చెట్లు • చెట్ల సంరక్షణకు ట్రీ గార్డ్స్ • కామన్ ఫెన్సింగ్ • వాచ్‌మెన్ మొదలగు సౌకర్యములతో మరియు వాస్తు, క్లియర్ టైటిల్ రికార్డులతో వెంటనే ఇల్లు కట్టుకొనే వారికి ప్రభుత్వ సంస్థల నుండి దీర్ఘకాలిక ఋణ సదుపాయములతో ఇండ్లప్లాట్లు అమ్మకమునకు కలవు.

ప్రమోటర్: L. సుబ్బరాజు, Cell: 98481 70322, Ph: 329536

**నెల్లూరు రియల్ ఎస్టేట్ మార్కెటింగ్**
విజయమహల్ సెంటర్, నెల్లూరు - 1

BR Ads. Ph: 336614

# దోమలు దోచిన 17 కోట్లు

నెల్లూరు మునిసిపల్ పాలన ముంత మోయడం వల్ల ప్రజలకు సరైన నిద్రకరువయ్యింది. పట్టణంలో పెచ్చు పెరిగిపోయిన దోమలతో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారు. బాగా అభివృద్ధి

**నెల్లూరు ప్రజల బాధలు చెప్పతరమా?**

చెందిన ప్రాంతాలుకాని, కంపచెట్లతో నిండిన కాలనీలు కాని ఎక్కడ చూసినా దోమల సమస్యే. మునిసిపల్ ప్రజారోగ్య శాఖలో 600 మందికి పైగా పర్మినెంట్ ఉద్యోగులు, మరో నాలుగు వందల మంది ఎన్‌ఎంఆర్‌లు వున్నారు. వీరంతా పనిచేస్తున్నట్లు నెల నెలా జీతాలు తీసుకొంటున్నారు. అప్పుడప్పుడు జీతాలివ్వలేదని కమిషనర్‌పై కయ్యానికి కాలు దువ్విన సందర్భాలు సైతం వున్నాయి. మునిసిపల్ బడ్జెట్‌లో ప్రజారోగ్యం కాపాడే బ్లీచింగ్, ఫెనాయిల్, దోమల నిర్మూలనకు వాడే ఎం.ఎల్. ఆయిల్ తదితర వస్తువులు కొనేందుకు కోటి రూపాయలకు పైగా వెచ్చిస్తున్నట్లు లెక్కలు మాత్రం చెబుతున్నాయి. దోమల నిర్మూలన సంగతి దేవుడెరుగు వాటి పేరుతో లక్షలు భోం చేస్తున్నారు.

ఈ సంగతిలా వుంచితే నెల్లూరు

కొరవ 14వ పేజీలో



నెల్లూరు రంగనాయకులపేటలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మే డాక్టరి రాజేశ్వరమ్మ, ప్రక్కన మునిసిపల్ ఛైర్మన్ అనూరాధ, కౌన్సిలర్లు దువ్వూరు అరుణ, నాగేశ్వర రావు, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, వైస్ ఛైర్మన్ సందాని బాషా వున్నారు.

# నేతలకు 'ఓటరు' శాపాలు

నెల్లూరు పాలిటెక్నిక్ కాలేజిలో 17తేది జరిగిన ఎమ్మార్వోటిసి, జడ్పీటిసి ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పలు ఆసక్తికరమైన అంశాలు చోటు చేసుకున్నాయి. ఈ కాలేజిలో ఇల్లమంత్రి ప్రాతినిధ్యం వహించే అల్లూరు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నియోజకవర్గ

**నెల్లూరుసంగతులు**

పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలాల ఓట్ల లెక్కింపు జరిగింది. కోవూరు మండల లెక్కింపు కేంద్రంలోని సిబ్బంది ఎమ్మార్వోటిసి, జడ్పీటిసి బ్యాలెట్లను విడదీసి కట్టడం, ఒక రౌండు ఓట్ల లెక్కింపును 11.30కల్లా పూర్తి చేసేశారు. ఆ తర్వాత ఎందువల్లో వారిలో నిస్పృత్తువ ఆవరించింది. లెక్కింపు మొదలు ఫలితం ప్రకటించే వరకు విడవలూరు లెక్కింపు కేంద్రంలోని సిబ్బంది, అధికారులు నత్తనడకన నడిచారు. పేరున్న నాయకులెవరూ లెక్కింపు కేంద్రాల వైపు కన్నెత్తి చూడలేదు. కౌంటింగ్ ముగిసే గంట ముందు కోవూరు కేంద్రం వద్ద చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆయనను వెన్నవుంటే సునీల్‌కుమార్‌రెడ్డి వచ్చి హడావుడి సృష్టించడం కనిపించింది. లెక్కింపు కేంద్రాలను సందర్శించిన ప్రత్యేక పరిశీలకుడు అనిల్ సి.పునీత పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఏజంట్ల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు కేంద్రాల్లోని జడ్పీటిసి బ్యాలెట్ల లెక్కింపు మొదటి రౌండు పూర్తయ్యేసరికి తెలుగుదేశం అభ్యర్థులే ఆధిక్యత కనబర్చారు. రెండవ రౌండు నుంచి

కొరవ 14వ పేజీలో

# టెంపరరీ వికలాంగుల జోరు

టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (డిఎస్‌సి)ని పురస్కరించుకొని ఎంపిక కోసం అభ్యర్థులు అడ్డదారులు తొక్కే పర్వం మొదలైంది. అభ్యర్థులు బోగస్ వికలాంగ సర్టిఫికేట్లు పొందేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ప్రభుత్వం వికలాంగులకు ప్రత్యేక కోటా కేటాయించి వుండడం, గత ఏడాది వికలాంగ బోగస్ సర్టిఫికేట్లు దాఖలు చేసిన వారు దర్జాగా వుద్యోగాలు చేస్తుండడంతో వీటిని పొందేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సర్టిఫికేట్ల కోసం వచ్చే వారితో పెద్దాస్పత్రి కిటకిటలాడుతోంది. గత ఏడాది ఈ సర్టిఫికేట్ల వ్యవహారంలో గందరగోళం చెలరేగిన నేపథ్యంలోనూ ఈసారి డాక్టర్లు పెద్దగా పరిశీలన జరపకుండానే ఈ సర్టిఫికేట్లు ఇచ్చేస్తున్నారు. వాస్తవంగా చెవుడులేని వాళ్లు వున్నట్లు నటిస్తే ఈ సర్టిఫికేట్లు ఇచ్చేస్తున్నారు. వీరికి చెవుడు నిర్ధారించే ప్రత్యేక పరికరంతో పరీక్షించడం లేదు. నాలుగు రోజుల క్రితం ఒక నిరుద్యోగి తెలివిగా ఒక వికలాంగుని డాక్టర్ వద్దకు తెచ్చి ఆ తర్వాతఫోటోల దగ్గర తన ఫోటో అంటించి డాక్టర్

**అయ్యోర్ల ఉద్యోగాల్లో అక్రమ దార్లు**

సంతకం సంపాదించినట్లు తెలిసింది. 12 మంది నిరుద్యోగులు తిరుపతి రుయా ఆస్పత్రిలో ఐదు వేల రూపాయలిచ్చి సంపాదించిన చెవిటి సర్టిఫికేట్లు దరఖాస్తుతో పాటు దాఖలు చేసినట్లు తెలిసింది. సమగ్రంగా పరిశీలన లేకపోవడం అన్ని దశల్లో లంచాలు పనిచేస్తుండటంతో బోగస్ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు పొందడం సులభమై పోయింది. దీని వల్ల వాస్తవ అర్హతలు వుండి, కష్టపడి చదివిన బి.ఇడిలు, సెకండరీ గ్రేడ్లు నష్టపోతున్నారు.

## ఎస్టీడి బూతుల్లో కంప్యూటర్లమాయాజాలం

నెల్లూరు టౌన్‌లోని ఎక్కువ శాతం ఎస్టీడి టెలిఫోన్ బూతుల్లో అక్రమ మార్గాలను అనుసరించడం వల్ల వివిధ గదారులపై పెనుభారం పడుతోంది. సహజంగా టెలిఫోన్ చేస్తే లోకల్ కాల్ వ్యవధి మూడు నిమిషాలు దీనికిగాను 1.26పైసలు బిల్లు రావాలి. కాని పలు టెలిఫోన్ బూతుల్లో రెండు నిమిషాల్లో మూడు నిమిషాలైనట్లు చూపే విధంగా

కొరవ 14వ పేజీలో




మా ఇంటి దివ్యజ్యోతి, మా ఆత్మబంధువు,
పేద ప్రజల జీవనజ్యోతి,
ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

కె.వి.ఆర్.

కలవకూరు వెంకటరెడ్డి గారి

ఇరవై ఆరవ వర్ధంతి
(20.7.2001 తేది)

సందర్భంగా వారి పవిత్రాత్మకు
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కె.వి.ఆర్. బ్రదర్స్ అండ్ సన్స్


# ఆహ్వానము



# చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపము

(సెంట్రల్ ఎయిర్‌కండిషన్డ్)

C.P.R. గార్డెన్స్, మాగుంట లే - అవుట్, నెల్లూరు



## శుభప్రారంభం

25.07.2001 తేది బుధవారం రాత్రి 9.48 గంటల మొదలు 9.52 గంటల లోగా

**26.07.2001 తేది గురువారం ఉదయం 9.00 గంటల మొదలు 12.00 గంటల లోగా**

## శ్రీ సీతారామ కళ్యాణం

**విందు : 26.07.2001 మధ్యాహ్నం 12.00 గంటలకు**

తమ రాకకై ఎదురుచూచు ...

**శ్రీమతి & శ్రీ చెరుకుపల్లి పిచ్చిరెడ్డి**

# వేనాటి సోదరులకు జనతిరస్కారం - యానాదిరెడ్డికి రిటైర్‌మెంట్ బెటర్!

కాంగ్రెస్ పార్టీ - చంద్రమోహన్‌రెడ్డిని! నిజానికి తతిమా రెండు స్థానాలు - ఇందుకూరుపేట, వెంకటాచలంలో సైతం హస్తగతం కావలసింది! తన నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు స్థానం లేదన్న అతిశయంతో ఆదమరచి వుండిన సోమిరెడ్డిని తలిత్తుకోనీకుండా చేసివుండవచ్చు - వీటి గెలుపు ద్వారా! కాని సి.వి.శేషారెడ్డి ఏదో తెలియని నిర్వేదానికిలోనై అభ్యర్థులను గాలికి వదిలేశాడు. ఇందుకూరుపేట జిప స్థానంలో తెలుగుదేశం మెజారిటీ కేవలం 652 ఓట్లు; మైపాడు, కావూరు ఎంపిటిసిలలో కాంగ్రెస్ అభ్యర్థులను నిలుపలేక పోవడం పార్టీకి తీరని నష్టం కల్గించింది. అవి రెండూ ఏకగ్రీవం కావడం, జిప పోలింగ్‌కు కాంగ్రెస్ తరపున ఏజంట్లు కూడా లేకపోవడంతో ఐదారువేల ఓట్లు కల్గిన ఆ రెండు గ్రామాలలో ఎన్నిక ఏకపక్షమైంది. జగదేవిపేటలో జెకె రెడ్డి సైతం కాంగ్రెస్‌కు అపకారం చేశాడు. ఈ వూళ్లలో ఏ ఒక్కదానిలో గట్టి ప్రయత్నం జరిగి వుండినా ఈ జిప స్థానం కాంగ్రెస్‌దై వుండేది.

వెంకటాచలంలో - ఈదగాలి సోదరులు అన్యమనస్కులు కావడం - తెలుగుదేశానికి లాభించింది. చివరి రోజులలో వారు చెయ్యి కాల్చుకున్నా, అప్పటికే నష్టం జరిగిపోయింది - కాంగ్రెస్‌కు!

*వేనాటి సోదరులకు*
*ఓపలేని పరాభవం*

సూళ్లూరుపేట సారా సామ్రాజ్యాధి

## జి.ప. ఎన్నికల సమీక్ష

(2వ పేజీ కొరవ)

కారం, రాజకీయ పెత్తనం తమ గుత్త సొత్తని వేనాటి సోదరులకు అభిజాత్యం. ఇంత కాలం అట్నే నడిచింది. వారు చెప్పిన వారినే ఎమ్మెల్యేలుగా నిలబెట్టడం తెలుగుదేశం పార్టీ సాంప్రదాయంగా మారింది. ఇప్పటి ఎమ్మెల్యే పరసా రత్నం - రెండవ పర్యాయానికల్లా ఏకుగా వచ్చినవాడు మేకుగా మారిపోయాడు. ఆ బాధే మనసును జివ్వుమన్పిస్తుంటే - ఈ ఎన్నికల్లో తమ కుటుంబ సభ్యుడ్ని ఓడించారు ఓటర్లు. వేనాటి మునిరెడ్డి తనయుడిని ఎంపిటిసి అభ్యర్థిగా నిలబెట్టి రాజకీయ ఆరంగ్రేటం చేయించ సంకల్పిస్తే - స్వంత గ్రామాలలోనే తిరస్కారం ఎదురు కావడం - ఓపలేని పరాభవం.

పరసా రత్నానికి కూడా పెద్ద సుఖమేదీ లేదు. నియోజకవర్గంలోని దొరవారి సత్రం, నాయుడుపేట జిప స్థానాలు మాత్రమే దక్కాయాయనకు. తడ, పెళ్లకూరు, సూళ్లూరుపేట చేజారిపోయాయి.

మాజీ మంత్రి పసల పెంచలయ్య సహాయనిరాకరణ చేసి, గడపదాటకుండా ఇంటి పట్టున వుండిపోయినా తడలో వాకాటి నారాయణరెడ్డి, పెళ్లకూరులో స్థానిక కాంగ్రెస్ నేత సత్యనారాయణరెడ్డి తంటాలుపడి గెల్పించారు. సూళ్లూరుపేటలో చాలా ఏళ్ల ఎదురుచూపు తర్వాత తనకు లభించిన చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నాడు - హర్షవర్ధనరెడ్డి. సేవించుటే తప్ప సేవలందుట ఎరుగని కాంగ్రెస్ భక్తుడు, నిబద్ధత కల్గినవాడు - హర్షవర్ధనరెడ్డి, మండలాధ్యక్షత పెద్ద పదవి కాకపోయినా స్వశక్తితో సాధించుకున్నది కాబట్టి సంతృప్తినే ఇస్తుంది. ఆయన పుణ్యమే - ఇక్కడ జిప స్థానం సైతం దక్కడం!

స్వంత ఎన్నికకు తప్ప, మరే సమయంలోనూ పార్టీకి వుపకరించక పోవడం ఏమి న్యాయం చెప్పండి - పెంచలయ్యగారూ?

సూళ్లూరుపేటలో తమ ఓటమి వెనుక పరసారత్నం ప్రచన్న హస్తం వుందని వేనాటి సోదరుల శంక; అయితే తాను ఎంపిక చేసిన జిప తెలుగుదేశం అభ్యర్థి పిట్ల సుబ్రహ్మణ్యాన్ని ఓడించ చూసి, తమ కాళ్లక్రిందకే నీళ్లు తెచ్చుకున్నారని పరసా వాదన. ఏది నిజమో ఎవరికెరుక!

*యానాదిరెడ్డికి*
*రిటైర్‌మెంట్ బెటర్*

కావలి నియోజక వర్గంలో ఒక్క కావలి రూరల్ మినహా తతిమా - జలదంకి, కలిగిరి, కొండాపురం - జిప స్థానాలు స్వంతం చేసుకున్నాడు ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డి. కావలి స్థానం 958 ఓట్ల తేడాతో గెల్చుకున్నది కాంగ్రెస్.

వేణుగోపాలరెడ్డి పట్టువదలని విక్రమార్కుడు. ఇల్లే ఇలలోకం, కడుపే కైలాసం అన్నట్లు - తనేంటో, తన కావలి రాజకీయాలేంటో తప్ప ఇంకొక విషయాల్లో తలదూర్చడు; వివాదాలలోకి రానూరాడు. తన ప్రమేయం కించిత్ లేకుండా బీద రవిచంద్రాదులు కావలిలోని మూడు రోజులు మకాంపెట్టి, కొండాపురం కాంగ్రెస్‌వాదులను టోకున కొనుగోలు చేయడానికి బేరం కుదుర్చుకొని, విక్రయపత్రం వ్రాసుకున్న తర్వాత తనకు చెప్పినా - ఎంత మాత్రం ఫీలవ్వని విశాల మనస్తత్వం. అది స్థానంలో ఇంకెవరుండినా గయ్‌మని ఎగిరిపడి వుండేవారు.

అయితే కావలి రాజకీయాలలో తన పట్టునిల్పుకోవడానికి వేణుగోపాలరెడ్డి ఎంతకూ వెనుకాడడం లేదు. కేవలం సంపద ప్రలోభంతో కాకుండా, స్నేహపూర్వక సంబంధాలు పెంచుకోవడంలో వేణుగోపాలరెడ్డి సఫలీకృతుడౌతున్నాడు. అందువల్లే వూడలు దిగిన మర్రిచెట్టువలె ఇంత కాలం కావలి నియోజకవర్గ గ్రామాలలో తన రాజకీయ పెత్తనం పాతుకపోయేట్లు చేసుకున్న కలికి యానాదిరెడ్డిని - డమ్మీగా మార్చేశాడు వేణుగోపాలరెడ్డి. కలిగిరి నుంచి ఎం.వి. రామిరెడ్డి వంటి సీనియర్ నేతలు తెలుగుదేశాన్ని చిట్లగొట్టి బయటకు వచ్చినా - ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయాడు యానాదిరెడ్డి. ఇక ఆయనకు రాజకీయాల నుంచి రిటైర్‌మెంట్ బెటర్.

ఒక్క కావలి రూరల్‌లో మాత్రమే కాంగ్రెస్ గెలవడానికి కారణం - తెలుగునేత నాయుడు రామప్రసాద్ సహకారం ఒక కారణం. మాజీ తెలుగు నేత డాక్టర్ ప్రభాకరనాయుడు, మునిసిపల్ ఛేర్మన్ గ్రంధి యానాదిశెట్టి వంటి వారంతా యానాదిరెడ్డి ప్రమేయం లేకుండా కష్టపడడం వల్లే గెలుపు సాధ్యమైంది. ఈ మండల గ్రామాల్లో నీటి ఎద్దడి నివారించడంలో ఎమ్మెల్యే వైఫల్యం, తత్ఫలితంగా ఆయనపై పెల్లుబికిన ప్రజల వ్యతిరేకత కాంగ్రెస్ అభ్యర్థిని గెల్పించాయి.

జిప స్థానంతో పాటు మండలాధ్యక్ష పదవి కూడా కాంగ్రెస్‌నే వరించింది ఇక్కడ. మొత్తం 15 ఎంపిటిసిలకు గాను వీరికి 9, వారికి 6 దక్కాయి. జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాలలో ఆ అవకాశం తెలుగుదేశానికే లభించింది.

తరువ 11వ పేజీలో

## జిప స్థానాలు గెల్చిన తీరు!

| కాంగ్రెస్ | తెలుగుదేశం |
|---|---|
| సీతారామపురం (ఒసి) | పరికుంటపాడు(ఒసి) |
| ఉదయగిరి (బిసి) | దుత్తలూరు (ఒసి) |
| మర్రిపాడు (ఒసి) | కలిగిరి(ఒసి. స్త్రీ) |
| వింజమూరు (బిసి) | కొండాపురం (బిసి) |
| కావలి (ఒసి. స్త్రీ) | జలదంకి (ఎస్‌సి. స్త్రీ) |
| కోవూరు (బిసి) | బోగోలు (ఒసి) |
| దగదర్తి (ఎస్‌సి. స్త్రీ) | కొడవలూరు (ఎస్‌సి) |
| అల్లూరు (ఎస్‌సి. స్త్రీ) | విడవలూరు (ఎస్‌టి) |
| ఆత్మకూరు (ఒసి.స్త్రీ) | బుచ్చి (బిసి.స్త్రీ) |
| ఎ.ఎస్.పేట(బిసి.స్త్రీ) | సంగం (ఒసి) |
| అనంతసాగరం (ఒసి) | ఇందుకూరుపేట (బిసి) |
| తోటపల్లిగూడురు (ఎస్‌సి.స్త్రీ) | వెంకటాచలం (ఎస్‌సి) |
| నెల్లూరు (బిసి) | చేజర్ల (ఒసి.స్త్రీ) |
| ముత్తుకూరు (బిసి.స్త్రీ) | కలువాయి (ఒసి.స్త్రీ) |
| పొదలకూరు (బిసి) | చిల్లకూరు (ఎస్‌టి) |
| రాపూరు (ఒసి) | కోట (ఎస్‌సి) |
| సైదాపురం(ఎస్‌టి) | నాయుడుపేట (ఎస్‌సి) |
| గూడూరు (ఎస్‌సి) | దొరవారి సత్రం (బిసి) |
| మనుబోలు (ఒసి) | వెంకటగిరి (ఒసి) |
| వాకాడు (ఒసి) | డక్కిలి (బిసి) |
| చిట్టమూరు (ఎస్‌టి. స్త్రీ) | *** |
| పెళ్లకూరు (బిసి.స్త్రీ) | బిజెపి |
| సూళ్లూరుపేట (ఎస్‌సి) | ఓజిలి (ఎస్‌టి) |
| తడ (ఎస్‌సి) | |
| బాలాయపల్లి (ఒసి. స్త్రీ) | |
| మొత్తం: 25 | మొత్తం: 21 |


## స్కాంపి రైతుల ఆశీస్సులతో




కేంద్రవ్యవసాయశాఖ మంత్రి శ్రీ నితీష్‌కుమార్ గారి నుండి అవార్డు అందుకుంటున్న "మహారాజ ఆక్వాటిక్స్" అధినేత శ్రీకాంత్

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా నెల్లూరు జిల్లాలో ప్రారంభించిన

## మంచినీటి (స్కాంపీ) రొయ్యల పెంపకము

అభివృద్ధికి మాతో సహకరించిన రైతు సోదరులు, మా సంస్థ సాంకేతిక నిపుణులు మరియు సిబ్బంది అవిరళకృషి ఫలితమే మాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది.

మీ ఆశీస్సులు, ఆదరాభిమానములతో జాతీయ స్థాయిలో

**జూలై 10న స్పెషల్ ఫిష్ ఫార్మర్స్ డే** సందర్భముగా

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ - ముంబాయి వారి ఆధ్వర్యములో
కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ నితీష్‌కుమార్ గారి చేతుల మీదుగా

**హీరాలాల్ చౌధురి గోల్డ్ మెడల్ అవార్డు 2001**

పొందినందుకు నెల్లూరు జిల్లా స్కాంపి రైతు సోదరులందరికీ
నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

మీ **శ్రీకాంత్**

**మహారాజ ఆక్వాటిక్స్**

నెల్లూరు, ఫోన్స్: 332941, 339583, 320125



# కృతజ్ఞతలు



12.7.2001 తేదిన జరిగిన ఆత్మకూరు మండల Z.P.T.C. ఎన్నికలో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఓటరు మహాశయులకు, నా విజయానికి సహకరించిన

ఎమ్మెల్యే శ్రీ బొల్లినేని కృష్ణయ్య నాయుడు గారికి,

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి. సుందర రామిరెడ్డి గారికి,

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మిత్రులకు,

నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఆత్మకూరు మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని

మనవి చేసుకుంటున్నాను.



**చెరుకూరు పద్మావతమ్మ**

(చెరుకూరు కృష్ణమనాయుడు గారి భార్య)

ఆత్మకూరు Z.P.T.C. సభ్యురాలు



# అనంతసాగరం మండల ప్రజలకు కృతజ్ఞతలు



బొల్లినేని కృష్ణయ్యనాయుడు
ఆత్మకూరు ఎమ్మెల్యే

డా. బి. సుందరరామిరెడ్డి
మాజీ ఎమ్మెల్యే

**అనంతసాగరం ZPTC, MPTC ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు**

బుట్టి లీలావతమ్మ (అనంతసాగరం). యం. మాలకొండయ్య (ఉప్పలపాడు). ఇ. చిన్నయ్య (కంభంపాడు).
వి. సుజాత (బొమ్మవరం). ఎ. వెంకటరమణయ్య (ఆమనిచిరువెళ్ల). యం. పెంచలయ్య (కొత్తపల్లి).
మెహరున్నిసా (దేవరాయపల్లి 1). ఇ. పోలయ్య (దేవరాయపల్లి 2)

అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజాసేవకు అవకాశం కల్పించిన ఓటరు మహాశయులకు మా విజయానికి కృషిచేసిన ఆత్మకూరు ఎమ్మెల్యే శ్రీ బొల్లినేని కృష్ణయ్య నాయుడు గారికి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి. సుందరరామిరెడ్డి గారికి, డాక్టర్ బి. రవీంద్రనాథ్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, అనంతసాగరం మండల ప్రజలకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.



**శ్రీమతి బుట్టి లీలావతమ్మ**
అనంతసాగరం ఎమ్పీటిసి సభ్యురాలు



**శ్రీ బుట్టి వెంకటకృష్ణారెడ్డి**
అనంతసాగరం జడ్పీటిసి సభ్యులు

# నెల్లూరు ముచ్చట్లు

[illegible]

## జి.ప. ఛైర్మన్ ఎన్నికకు రంగం సిద్ధం!

జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నిక షెడ్యూల్‌ను కలెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. దీని ప్రకారం జి.ప ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక 23తేది మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుంది. ఒకవేళ ఏ కారణం చేతనైనా 23తేది ఎన్నిక జరుగకపోతే 24తేది ఖచ్చితంగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ పదవులకు రాజకీయ పార్టీల తరఫున పోటీ చేయదలచిన అభ్యర్థులు 22తేది 11 గంటలలోగా పార్టీ గుర్తింపు పత్రం, విప్ జారీ చేస్తే దాని ప్రతిని కూడా సిఇఓకు అందివ్వాలట. ఈ ఎన్నికలకు ముందు ఇద్దరు కో ఆప్టెడ్ సభ్యులను ఎంపిక చేసుకోవాలి. ఈ పదవులకు పోటీ చేసే అభ్యర్థులు 23తేది ఉదయం 9-10 గంటల మధ్య నామినేషన్లు సమర్పించాలి. వీటి పరిశీలన10-12 గంటల మధ్య పూర్తి చేస్తారు. అన్నీ సక్రమంగా వున్న వారి పేర్లను 12 గంటలకు నోటీసు బోర్డులో పెడతారు.ఒంటిగంటలోగా ఉపసంహరణలు పూర్తి చేయవచ్చు. మధ్యాహ్నం ఒంటి గంటకు కొత్తగా ఎన్నికైన జడ్పీటిసి సభ్యుల ప్రమాణ స్వీకారం, వెనువెంటనే కో ఆప్టెడ్ సభ్యుల ఎన్నిక పూర్తవుతుంది. కో ఆప్టెడ్ సభ్యుడ్ని ప్రతిపాదించే, జడ్పీటిసి సభ్యులు మాత్రం ఉదయం 8గంటలకే సిఇఓ దగ్గర పదవీ ప్రమాణం చేయాలి. మధ్యాహ్న భోజన విరామా నంతరం ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నికకు తెరలేస్తుంది.


**ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు**

A.T.A. No. 8/2000

బెజె వెంకా రెడ్డి - అపిలెంట్

Vs.

శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానం rep. by its ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, బి. నిడమానూరు, వగైరా -రెస్పాండెంట్లు

TO : R2 : చదలవాడ మల్లిఖార్జున రావు, s/o సుబ్బయ్య, పోతవరం, ఎన్.జి. పాడు మండలం - అనువారికి

పై నంబరు A.T.A. పై నంబరు అప్పిలెంటు మీ మీద, మరియొకరి మీద దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం 27.7.2001 తేదికి వాయిదా అయి వున్నది. సదరు విషయంపై మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్న యెడల సదరు తేది ఉదయం 10.00 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని, మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా : 27.7.2001

P. బాలిరెడ్డి

యం.ఎస్.ఎ. ప్రసాదు

అప్పిలెంటు తరపు అడ్వకేట్లు, ఒంగోలు


## కలెక్టర్ కృతజ్ఞతలు

ఎమ్పీటిసి, జడ్పీటిసి ఎన్నికలు, కౌంటింగ్ వ్యవహారాలను సజావుగా నిర్వహించి పూర్తి చేసిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులకు కలెక్టర్ కృతజ్ఞతలు చెప్పారు. శాంతి భద్రతలు కాపాడడంలో విశేష కృషి చేసిన జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరెడ్డిని - కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## పాపం... కామ్రేడులు, కమలనాథులు!

జడ్పీటిసి, ఎమ్పీటిసి ఎన్నికలు సిపిఎం, సిపిఐ, బిజెపిలకు చేదు అనుభవాలు మిగిల్చాయి. ఐదు జడ్పీటిసి స్థానాలకు పోటీ చేసిన సిపిఎం అభ్యర్థులుఎక్కడా రెండువేల ఓట్లుదాటి ముందుకు పోలేక పోయారు. రెండు చోట్ల నిలబడ్డ సిపిఐ అభ్యర్థుల్లో నెల్లూరు రూరల్ నుండి పోటీ చేసిన పమజుల దశరథరామయ్య మాత్రం 9వేల పైచిలుకు ఓట్లు సాధించి తన పట్టు చూపారు. 18చోట్ల పోటీ చేస్తామని బీరాలు పలికిన బిజెపి చివరికి మూడు చోట్ల పోటీ చేసి చావు తప్పి కన్ను లొట్టబోయి ఓజిలి స్థానం అతి కష్టం మీద గెల్చుకొంది. 62 ఎమ్పీటిసి స్థానాలకు పోటీ చేసిన సిపిఎం 13, 11చోట్ల పోటీకి దిగిన సిపిఐ 2, 64చోట్ల గోదాలో నిలచిన బిజెపి 20 స్థానాలతో సర్దుకోవాల్సి వచ్చింది. గుడ్డికంటే మెల్ల అన్నట్లు తెలుగుదేశంతో పొత్తు పెట్టుకొన్న బిజెపికి 20 స్థానాలొస్తే, పొత్తులు లేకుండా పోటీకి దిగిన కామ్రేడ్లకు 15 ఎమ్పీటిసి స్థానాలు మాత్రమే వచ్చాయి.

## రెండవసారి జడ్పీటిసి అయిన కొమ్మి సతీమణి

రెండవసారి జడ్పీటిసి ఎన్నికల బరిలో, నిలబడి గెలిచిన ఘనత ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు సతీమణి ప్రమీలాదేవికి దక్కింది. గతంలో చేజర్లకు ప్రాతినిధ్యం వహించిన ఆమె మళ్లీ ఇక్కడ నుంచే పోటీ చేసి మంచి మెజార్టీతో గెల్చి, జడ్పీలో కాలిడనున్నారు. ఆమె తప్ప, తతిమా సభ్యులందరూ జిపకు కొత్త ముఖాలే!

## భార్య విజేత - భర్త పరాజితుడు!

జడ్పీటిసి, ఎమ్పీటిసి ఎన్నికల సందర్భంగా ఆత్మకూరు మండలంలో ఓ తమాషా జరిగింది. ఆత్మకూరు జడ్పీటిసి మహిళలకు రిజర్వు చేయడంతో అక్కడి మండల కాంగ్రెస్ నేత చెరుకూరు కృష్ణయ్యనాయుడు తన భార్య పద్మావతమ్మను పోటీకి దింపారు. తాను మాత్రం కరటంపాడు ఎమ్పీటిసి స్థానం నుంచి పోటీ చేశారు. ఏ మాత్రం రాజకీయ అనుభవం లేని పద్మావతమ్మ 979 ఓట్ల మెజార్టీతో గెలవగా, మండల పార్టీ అధ్యక్షుడైన కృష్ణయ్యనాయుడు రాఘవయ్య నాయుడు చేతిలో 121 ఓట్ల తేడాతో ఓడిపోయారు. దీంతో ఆయన అభిమానుల్లో అమ్మ గెలిచిందన్న ఆనందం, అయ్య ఓడిపోయాడన్న బాధ కనపడుతున్నాయి.

## జీవప్రదాతకు సజలనయన ప్రణామం!



ఎనిమిదేళ్లు గడిచి పోయాయి - జమీన్‌రైతు జీవప్రదాత నెల్లూరు శ్రీరామమూర్తి గారు నిర్జీవులై! ఈ ఎనిమిదేళ్లు ఎనిమిది యుగాలుగా కన్పిస్తున్నాయి. తుది శ్వాస విడిచే వరకు పత్రికా సంపాదకత్వమే తన ప్రాణంగా భావించి, పత్రిక భవిష్యత్తు కోసం జీవితం పణంగా పెట్టిన ఆయన ఎడబాటు - ఎన్నేళ్లు గడచినా దుర్భరంగానే కన్పిస్తున్నది. ఎనిమిదవ వర్థంతి సందర్భంగా సజలనయనాలతో ఆయన్ను స్మరించుకొంటున్నాము; ప్రణమిల్లుతున్నాము.

- జమీన్‌రైతు కుటుంబం

## భార్యా, భర్తలిద్దరూ విజేతలే!

సంగం మండలంలో జడ్పీటిసి, ఎమ్పీటిసి ఎన్నికల్లో పోటీ చేసిన భార్యా, భర్తలిద్దరూ విజయం సాధించారు. సంగం జడ్పీటిసి స్థానానికి పోటీ చేసిన శేఖరయ్య స్వల్ప మెజార్టీతో గట్టెక్కగా, ఆయన భార్య లీలావతమ్మ వంగల్లు ఎమ్పీటిసి స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

## ఆర్టీసికి కొత్త ఆర్ఎం

ఆర్టీసి నెల్లూరు రీజియన్ మేనేజర్‌గా బి.సీతారాం నియమితులయ్యారు. కడపలో పనిచేస్తూ బదలీపై ఇక్కడకు వచ్చారు. నెల్లూరులో ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కూడా లేకపోవడం వల్ల ఆ బాధ్యతలు కూడా సీతారాం నిర్వహిస్తారు. అక్కడ పనిచేస్తుండిన ఓ.హెచ్.బాలకృష్ణారావు ప్రమోషన్‌పై హైదరాబాదుకు బదలీ అయ్యారు.

## కౌలాలంపూర్‌కు డా.సత్యనారాయణమూర్తి

నెల్లూరులో ప్రముఖ షుగర్ డాక్టర్ సత్యనారాయణమూర్తికి కౌలాలంపూర్‌లో జరిగే అంతర్జాతీయ మధుమేహ వ్యాధి సదస్సులో పాల్గొనమని ఆహ్వానం అందింది. దీన్ని అందుకొని డాక్టర్ ఈ రోజున (20తేది) బయలుదేరి వెళ్లారు. 21తేది నుంచి 24తేది వరకు జరిగే సదస్సులో పాల్గొని, 25తేది తిరిగి నెల్లూరు వస్తారు.

కొరవ 8-B పేజీలో

## చావుతప్పి

మొదటి పేజీ కొరవ

ఇంతటి పరాజయ పరాభవం రుచి చూడడం ఇదే ప్రథమం. 1987లో జరిగిన ఎన్నికలలో 19 జిపలు వారి స్వంతమయ్యాయి; 1995లో చంద్రబాబు నేతృత్వంలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 22 జిల్లాలలోనూ సైకిల్ జెండా రెపరెపలాడింది. కాని ఈసారి పదంటే పది జిల్లాలలో చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు గెల్చింది!

రాష్ట్రంలో ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకొంటే ఈ ఫలితాలు - చంద్రబాబు ప్రభుత్వానికి ఎంతటి తీవ్ర అభిశంసనో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో అధికార పక్షంగా తెలుగుదేశం ఎంత బలోపేతంగా వుందో, కాంగ్రెస్ అంత నీరసించి పోయివుంది. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ వాదులు, కార్యకర్తలు చేష్టలుడిగి, జవసత్వాలు కోల్పోయి, భవిష్యత్ పట్ల ఉత్సాహం ఆశ లేకుండా, నిరాశావాదంతో, నిర్వీర్యులై పోయివున్నారు. రాష్ట్ర స్థాయిలో నాయకత్వం అన్నది లేని దయనీయ స్థితిలో పడిపోయింది పార్టీ! పేరుకు మాత్రమే! చాలా నియోజక వర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్ వేయడానికి డబ్బు లేక ఇబ్బంది పడ్డారన్నది నిష్ఠూర సత్యం! రేపు అన్నది కనుచూపు మేరలో కన్పించని నిరామయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుకు చందాలివ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు, దానితో నామినేషన్ వేసి ఇంటి పట్టున వుండి పోయారు కొన్ని వేల మంది ఎంపిటిసి, జడ్‌పిటిసి అభ్యర్థులు. ప్రచారం చేయడానికి వారికి కరపత్రాలు, జెండాలు కూడా ఇచ్చిన వారు లేరు!

ఇంత బలహీనమై పోయిన ప్రతిపక్షంతో - ఎన్నికల బరిలోకి దిగిన తెలుగుదేశం పార్టీ ఎటువంటి విజయం సాధించాలి - అన్న కోణం నుంచి చూస్తే - ఈ ఎన్నికల ఫలితాలు చంద్రబాబు ప్రభుత్వం పట్ల ఎంతటి తీవ్ర అభిశంసనో అర్థమౌతుంది. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం సమిష్టి కృషి జరిపి; పార్టీ యంత్రాంగంలో విశ్వాసం పాదుకొల్పి; వనరుల కల్పనకు ప్రయత్నించి; అధికార పార్టీకి ధీటుగా ప్రచార పర్వం నిర్వహించి వుంటే - చంద్రబాబు చేసిన కృషిలో పదవ వంతు శ్రద్ధ పెట్టి పనిచేసి వుంటే - తెలుగుదేశం పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయి వుండేదనడం నిజం. కాంగ్రెస్ నేతల అలక్ష్యం, నిరాసక్తత, నిర్లిప్త వైఖరుల ఫలితంగా ఆ ప్రమాదం తృటిలో తప్పించుకున్నారు చంద్రబాబు. ప్రజానుగ్రహం కోల్పోయినా, అదృష్టదేవత తోడు ఇంకా మిగిలి వుంది ఆయనకు! *


**In the Court of the Senior Civil Judge :: Nellore**

E.P. No. 55 of 1990

O.P. No. 67 of 1971

Between:

1. Anam Krishna Reddy, 2. Anam Chandrasekhara Reddy, 3. Anam Prabhavathamma (died), 4. G. Sireesha, 5. M. Sailaja, 6. A. Madhukumar Reddy (Petitioners/DHr 2 to 4 are rep. by their G.P.A. A. Maheshkumar Reddy, petitioner No.7), 7. A. Mahesh Kumar Reddy (Petitioners 4 to 7 are added as per orders dt. 01-02-2001 in E.A. No. 141/1999) ... Petitioners

And

Revenue Divisional officer (Land Acquisition Officer), Nellore ... Respondent

**వేలం ప్రకటన**

పై నంబరు కేసులోని ప్రతివాది స్వాధీనములో వుండే షెడ్యూలు దాఖలా చరాస్థులను పై కోర్టులో 27.7.2001 తేది ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు బహిరంగ వేలము వేయబడును. పాట పెట్టదలచిన వారు పై కోర్టులో హాజరై వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

| S. No. | Description | Amin's Value | DHR Value |
|---|---|---|---|
| 1. | గోద్రెజ్ అలమరలు - 8 (గోద్రెజ్ బీరువాలు - 5 అరలు) | Rs. 32,000/- | Rs.25,000/- |
| 2. | గోద్రెజ్ కుర్చీలు - 20 ("S" కుర్చీలు) (ప్లాస్టిక్ అల్లినవి) | Rs. 2,000/- | Rs. 1,000/- |
| 3. | సీలింగ్ ఫ్యాన్స్ (పేర్లు లేవు) - 8 (కండిషన్‌లో వున్నవి) | Rs. 2,400/- | Rs. 2,000/- |
| 4. | ఇనుప అలమరలు - 4 (ఇనుప బీరువాలు - 4 అరలు) | Rs. 2,000/- | Rs. 1,000/- |

Nellore

Dt. 11-7-2001

G. AUDISESHA REDDY, B.Sc., B.L.

P. GIRIDHARA RAO, B.Sc., B.L.

Advocates for Petitioners / DHrs



ప్రముఖ కంపెనీల, సొసైటీల వారి డైరెక్ట్ ఆఫర్ కేవలం "చందన" లో

ఆషాఢం సీజన్ సేల్ 50% వరకు తగ్గింపు



ఆషాఢ మాసం వచ్చిందంటే మహిళలకు డిస్కౌంట్ ధరల పండుగ తెచ్చింది. ప్రతి ఆషాఢంలా కాకుండా ఈ ఆషాఢం అతివల ఆనందానికి ప్రత్యేకంగా అందిస్తుంది రాజీపడని క్వాలిటీ, వెరైటీలతో భారీ తగ్గింపు ధరలతో ఆహ్వానం పలుకుతూ ...

చందన బ్రదర్స్

లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూమ్

జి.టి. రోడ్, ఫోన్ : 323420

నెల్లూరు

ALL BANK CARDS ACCEPTED

Raji Ads, Ph: 324110

## జి.పి. ఎన్నికల సమీక్ష

(11వపేజీ కొరవ)

# గురుశిష్యులకు ఓటుబెత్తం వాతలు - గెలుపులో, మెజారిటీలో ఆనం బ్రదర్స్ అధిక్యత!

ఆత్మకూరు రాజకీయాలలో గురు శిష్యుల వంటివారు - ఆనం సంజీవరెడ్డి, డాక్టర్ సుందరరామిరెడ్డి! వీరిద్దరికీ ఓటు బెత్తంతో వాతలు పెట్టారు - ఆత్మకూరు మండల ఓటర్లు. తన కుమారుడు డాక్టర్ రవీంద్రనాథ్‌కు ఈ మండల కిరీటం తగిలించాలనుకున్నారు - డాక్టరు గారు. అందుకే - అతడ్ని అనంతసాగరంలో జిప అభ్యర్థిగా నిలబడమని తన గురుదేముడు ఆదేశించినా లెక్క పెట్టకుండా ఎంపిటిసికి నామినేషన్ వేయించాడు. అయితే ఆత్మకూరు, అనంతసాగరం జిప స్థానాలు రెండూ కాంగ్రెస్ గెల్చుకున్నా, ఆత్మకూరు మండలం మాత్రం దేశం పరమైంది. చివరి నిముషంలో అలకపాన్పు ఎక్కి, పచ్చ చొక్కా తొడుక్కున్న అల్లారెడ్డి కృష్ణారెడ్డి డాక్టర్ మీద పగసాధించి, ఎంపిటిసి సభ్యుల్లో మెజారిటీ సంపాదించాడు.

కరటంపాడు గ్రామమంటే ఆనం సంజీవరెడ్డి గారి కనుసన్నలలో పిల్లివలె మసలే పల్లెటూరు. ఆ పల్లె ఈ ఎన్నికల్లో తిరగబడింది. గత యాభైఏళ్లలో ఎన్నో ఎన్నికల్లో సంజీవరెడ్డి ఎటు వేయమంటే అటు ఓటువేసిన కరటంపాడు గ్రామస్తులు - ఈసారి ఆయన హస్తంపై గ్రుద్దమంటే - సైకిల్‌ను వరించారు. ఈ స్వంత గ్రామంలో ఓటమి - సంజీవరెడ్డి జీవితంలో మర్చిపోలేని వాత క్రిందే లెక్క.

ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని నియోజక వర్గాలలో గెలుపొందాలని తాపత్రయపడాడు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణమ నాయుడు. ఒక్క చేజర్లలో మాత్రమే ఆయన శపథం నెరవేరలేదు. మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు తన సర్వ శక్తులూ వొడ్డి, తతిమా మూడు మండలాలు మర్చిపోయి, చేజర్లలో మాత్రం తన సతీమణిని జిప సభ్యురాలిగా గెల్పించారు. ఈ స్థానంలో ఓడివుంటే లక్ష్మయ్య రాజకీయ జాతకం తెరమరుగైపోయి వుండేది.

### మేనకూరుకు ఎదురుదెబ్బ

బుచ్చిరెడ్డిపాళెంలో ఎప్పుడూలేని రీతిలో కాంగ్రెస్ ఓటమి చవి చూచింది. ఎప్పుడే స్థానిక ఎన్నిక జరిగినా కాంగ్రెసే గెలుస్తుండేదిక్కడ. మేనకూరు కుటుంబీకులు పెత్తనం చేసేవారు. జిప స్థానం చేజారడమే కాదు - ఈసారి మేనకూరు రాధారెడ్డి స్వయంగా ఎంపిటిసిలో ఓడిపోయాడు. తమ స్వంత వూరు, స్వంత వీధులలో ఈ ఓటమి వారిని ఖంగు తిన్పించింది.

బుచ్చిలో విజయం - తెలుగు దేశానికి సంతోషదాయకం. చాలా ఏళ్ల నుంచి ఎదురు చూస్తుండినారీ తరుణం కోసం. ఆదాల ప్రభాకరరెడ్డి హయాంలో దక్కిందది! లైబ్రరీ ఛేర్మన్ గోవర్ధన్‌రెడ్డి మరొక రెండంగుళాల పొడుగు సాగి పోతాడు - ఆనందం తట్టుకోలేక!

ఇక్కడ సిపిఎంతో పొత్తు పెట్టుకొని దెబ్బ తినిపోయామని కాంగ్రెస్ వాదుల ఆవేదన. వారు తమ ఓట్లు వేయించుకొన్నారు కాని, తమకు వేయలేదని - వీరి ఆరోపణ. పొత్తు లేకుండా అన్ని ఎంపిటిసిలలో పోటి చేసి వుంటే మండలం జారిపోయేది కాదని ఇప్పుడు బాధపడుతున్నారు.

### మెజారిటీల్లో ప్రథమం - విజయమూ సంపూర్ణం!

ఆనం సోదరులు తమ రాజకీయ దర్పం ప్రదర్శించారీ ఎన్నికల్లో! రాపూరు లోని మూడు, నెల్లూరు రూరల్ స్థానం - మొత్తం నాలుగింటినీ గెల్చుకున్నారు. మనుబోలు, రాపూర్లో గెలుపుకు చాలా కష్టపడి వలసి వచ్చింది. తెలుగుదేశం వైఎస్ఆర్ టఫ్‌ఫైట్ ఇచ్చాడు. సైకిల్ గుర్తుతో ఏ ఒక్క మండలమూ గెల్చుకోలేక పోయిన అసెంబ్లీ నియోజకవర్గం ఇది ఒక్కటే. జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు తెలుగుదేశం పార్టికి వైటి కాయుడు పోటి చేయబట్టి సర్రవాడ, దుత్తలూరు గ్రామాలలో తెలుగుదేశం తన పట్టు నిలుపుకోగల్గింది. ఫలితంగా ఇటు దుత్తలూరు జిప స్థానంతో పాటు, అటు వరికుంటపాడు దక్కింది. లేకుంటే కాంగ్రెస్ నేత మేకపాటి చంద్రశేఖరరెడ్డి మొత్తం నియోజకవర్గాన్ని కబళించేసి వుండేవారు. ఎమ్మెల్యే పరువు వెలిగొండ రిజర్వాయర్‌లో కలిసి వుండేవారు.

చాలా కసిగా ఎన్నిక చేశారిపారిశేఖరరెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెరవెనుక నుంచి మద్దతు ఇచ్చారు. దానితో ఉదయగిరి, సీతారామపురం, మర్రిపాడు, వింజమూరు మండలాలు నాలుగూ గెల్చుకున్నారు.

### గూడూరు పిట్టపోరు కాంగ్రెస్ పిల్లి తీర్చింది!

గూడూరు రూరల్‌లో కాంగ్రెస్ గెలుపు విశేషమైనది. తెలుగుదేశం గ్యారంటీ అనుకొన్న సీటు ఇది. కాంగ్రెస్‌వాదులూ పెద్దగా ఆశలు పెట్టుకోలేదు. అయితే చెన్నూరు గ్రామ రాజకీయాల్లో తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు వైఎస్ఆర్, చెన్నూరు విజయమోహన్‌రెడ్డిల మధ్య చెలరేగిన పోరు - కాంగ్రెస్‌కు లాభించింది. జిప స్థానమే కాదు - మండలంలోనూ మెజారిటి సాధించారు. గూడూరు కాంగ్రెస్ ప్రతినిధి ఎల్లసిరి గోపాలరెడ్డికి చాలా కాలం తర్వాత లభించిన విజయవార్త ఇది. గూడూరులో, ఎన్నికనగానే ఓటి పలుకు పలకడం

### ఉదయగిరి గోవిందే!

ఉదయగిరి ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పైకి చూడడానికి చాలా నాటు పద్ధతిలో, పల్లెటూరివాటంతో కన్పడతాడు కాని - రాజకీయ ముందు చూపులో మాత్రం మహామేధావి అని నిరూపించుకున్నాడు. తన నియోజకవర్గం జిప స్థానాలు, మండలాలు ఈసారి తనకు ఎకటించబోతున్నాయని ఎట్లో వాసన పసిగట్టినట్టున్నారాయన. ఎంతో తెలివిగా వైటి నాయుడ్ని బుట్టలో వేసుకొని, దుత్తలూరు జిప స్థానంలో విసిరేశాడు. వైటికి కుదుమిస్తే పండగ; ఎందుకిచ్చారో నన్న ఆలోచన వుండదు. నేరుగా వెళ్లి ఇరుక్కపోయాడు. దండగ మాలిన పనికి శక్తికి మంచి అప్పుచేసి వుంటాడు.

### వైటి లేకుంటే ఉదయగిరి గోవిందే!

ఉదయగిరి ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పైకి చూడడానికి చాలా నాటు పద్ధతిలో, పల్లెటూరివాటంతో కన్పడతాడు కాని - రాజకీయ ముందు చూపులో మాత్రం మహామేధావి అని నిరూపించుకున్నాడు. తన నియోజకవర్గం జిప స్థానాలు, మండలాలు ఈసారి తనకు ఎకటించబోతున్నాయని ఎట్లో వాసన పసిగట్టినట్టున్నారాయన. ఎంతో తెలివిగా వైటి నాయుడ్ని బుట్టలో వేసుకొని, దుత్తలూరు జిప స్థానంలో విసిరేశాడు. వైటికి కుదుమిస్తే పండగ; ఎందుకిచ్చారో నన్న ఆలోచన వుండదు. నేరుగా వెళ్లి ఇరుక్కపోయాడు. దండగ మాలిన పనికి శక్తికి మంచి అప్పుచేసి వుంటాడు.

కొరవ 8-B పేజీలో




దగదర్తి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా
నన్ను ఎంపిక చేసి, ప్రజల కష్టసుఖాలలో
పాలుపంచుకొనే భాగ్యం కల్పించిన
**మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి,**
**మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటంరెడ్డి విష్ణువర్ధన రెడ్డి** గార్లకు



ఎంపిటిసి స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెల్పించిన
**ఓటర్లకు, సహకరించిన సిపిఎం, కాంగ్రెస్ కార్యకర్తలకు**

ఎన్నికల ప్రచార బాధ్యత తమ భుజాలపై వేసుకొని, సర్వం తామై కృషి చేసిన
**తాళ్లూరు సోదరులకు, దొడ్డపనేని సోదరులకు,**
**వేముల ఆదిశేషయ్య** (మాజీ మండలాధ్యక్షుడు) **గారికి**

## నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు!

**ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని సవినయంగా మనవి చేస్తున్నాను.**

22-07-2001 తేది దగదర్తి మండల కార్యాలయంలో
జరిగే అధ్యక్ష పదవీ ప్రమాణస్వీకారానికి విచ్చేయవలసిందిగా
స్నేహితులకు, శ్రేయోభిలాషులకు, కాంగ్రెస్ అభిమానులకు
**ఇదే మా సాదర ఆహ్వానం!**

**--గోగుల వెంకయ్య**



# డబ్బుతో ఓటమిని గెలుపు చేయచూడడం క్షమార్హం కాదు!

ఛైర్మన్ జిప స్థానాలకు జరిగిన ఎన్నికలలో అభ్యర్థులను గెల్పించుకోవడం కంటే, గెల్చిన వారిని దాచిపెట్టుకోవడం కష్టంగా పరిణమించింది కాంగ్రెస్ పార్టీకి. జిల్లా చరిత్రలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని కొత్త కొత్త పద్ధతులు, పరిణామాలు తలెత్తుతున్నాయి జిల్లా రాజకీయాలలో!

జిపలో మొత్తం స్థానాలు నలభై ఆరు; ఛైర్మన్‌గా తమ అభ్యర్థిని గెల్పించుకోవడానికి ఎవరికైనా 24 ఓట్లు చాలు; కాంగ్రెస్‌కు 25 స్థానాలు దక్కాయి. అందుల్ల ఎన్నిక సాఫీగా జరిగిపోవాలి. తెలుగుదేశం, బిజెపిలకు కల్పి 21స్థానాలే వచ్చాయి. అందువల్ల వారు గౌరవంగా ప్రతి పక్షంలో కూర్చోవాలి. కాని ఆ ఓటమి అంగీకారం తెలుగుదేశం నేతలలో కన్పించడం లేదు. క్రిందపడినా పై చేయినాది అన్పించుకోవాలనే తాపత్రయంతో చేయరాని తప్పులు చేస్తున్నారు - జిల్లా మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి.

సిఎం నుంచి ఫోన్ వత్తిడి వుందో; లేక తనకు తానుగా తప్పుదారి తొక్కుతున్నాడో; లేక అనుచరుల దురాశను నియంత్రించలేని బలహీనతకు గురౌతున్నాడో తెలియదుకాని - మంత్రి పేరిట కాంగ్రెస్ జిప సభ్యుల కొనుగోలుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అభ్యర్థుల

## కాంగ్రెస్ అభ్యర్థుల కొనుగోలుకు తెలుగునేతల ప్రయత్నం వెగటు కల్గిస్తున్నాయి.!

బంధు మిత్రుల ఇళ్లకు వెళ్లి, బ్రీఫ్‌కేసులు తెరిచి నోట్ల కట్టలు చూపించి, వారి కళ్లు చెదరేటట్లు చేసి, మీరెంతో చెప్పండి - కొంటాం - అని నిక్కచ్చిగా ఆఫర్ చేస్తున్నారు. రహస్యం లేదు, దాపరికం లేదు. పబ్లిక్ ఎస్‌టిడి బూత్‌ల నుంచి, వీధుల్లో నిలబడి సెల్‌ఫోన్స్‌లో అందరూ వినేటట్లు తమ బేరసారాలు వివరిస్తున్నారు. ఈ తంతు సమస్తం చూడడానికి, వినడానికే వెగటుగా, వికారంగా వుంది.

రాజకీయాలలో ఇవతలి వారిని అవతలికి; అవతలి వారిని ఇవతలికి లాగడానికి ధన ప్రలోభాలు ఎర చూపడం కొత్తేమీ కాదు. కాని దానికీ ఒక పరిమితి, హద్దు వుంటాయి. మనుషులను బక్రాలు, గొర్రెల మాదిరి బేరాలు చేయడం రాజకీయాలకి కాదు - సామాజికంగా కూడా చెడు పరిణామం. పేద కుటుంబాల నుంచి వచ్చిన వారిలో కొందరు డబ్బుకు ఆశ పడడంలో తప్పు లేదు. ధనంపై ప్రేమ, అవసరం ఎంతటి వాడినైనా దిగజారుడుకు ప్రేరేపిస్తుంది. ఆ బలహీనతను ఇంత వికృతంగా దుర్వినియోగం చేయు చూడడం మహా అపచారం.

జిల్లా రాజకీయ చరిత్రలో ఇటువంటి చెడు సాంప్రదాయం ఎప్పుడూ లేదు. వీటిని ప్రోత్సహించడం మంత్రి గౌరవానికి భంగకరం తమ ఓటమిని గౌరవంగా అంగీకరించి ప్రక్కకు తప్పుకొంటే ముందాగా వుంటుంది. అక్రమ మార్గాలలో ఓటమిని గెలుపుగా మార్చడానికి ప్రయత్నిస్తే జనం హర్షించరు; క్షమించరు.

## ఎన్నికల సమీక్ష

8-A పేజీ కొరవ

అందరికీ అలవాటు. కర్నుడి చావిలో శల్యుడి మాటవలె అవి గోపాలరెడ్డిని నిరుత్సాహపరుస్తుంటాయి; ఫలితమూ అట్లనే వుంటుంది. ఆ ఆనవాయితీ ఈసారైనా తప్పినందుకు సంతోషిద్దాం!

### వెంకటగిరిలో దురు దెబ్బ!

వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరి, డక్కిలి, ఓజిలి జిప స్థానాలు తెలుగుదేశం పరం కావడం ఎమ్మెల్యే రాజ్యలక్ష్మమ్మ గారికి పెద్ద ఎదురుదెబ్బ. బాలాయపల్లి, సైదాపురంలలో మాత్రం కాంగ్రెస్‌ను గెల్పించుకున్నారామె.

సినీనటి శారద ఎంత శ్రమ పడిందో - ఇక్కడి తెలుగుదేశం అభ్యర్థులను గెల్పించడానికి! ఈ విజయానికి ముచ్చటపడిన చంద్రబాబు రాజ్యసభ సీటు ఇస్తే శ్రమకు ఫలితం - లేకుంటే సర్వం బూడిదలో పోసిన పన్నీరే! *

# ముషారఫ్ విందులో నెల్లూరు చేపల పులుసు!

ఆగ్రాలో పాకిస్తాన్ అధ్యక్షుడు ముషారఫ్ జరిపిన శిఖరాగ్ర సమావేశానికి నెల్లూరుతో బాదరాయణ సంబంధం ఏర్పడింది. బోడిగుండుకు మోకాలికి ముడిపెట్టినట్లు కన్పించినా - ఇది నిజం.

ఆగ్రాలో ముషారఫ్‌కు ఆతిథ్యం కల్పించిన స్టార్‌హోటల్ యాజమాన్యం ఆయన కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఫంటకాలలో "నెల్లూరు చేపల పులుసు" ఒక స్పెషల్ ఐటం. హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా వంటవారిని రప్పించి మరీ ఈ చేపల పులుసు వండి పెట్టారట పాక్ అధ్యక్షుడికి! పచ్చి చేపలు ఫ్రెష్‌గా మద్రాసు నుంచి విమానంలో దించుకున్నారు. ఉప్పు, కారం దండిగా దట్టించిన ఆ పులుసు లొట్టలేస్తూ ఆరగించాడట - ముషారఫ్. తాను వెళ్లేటప్పుడు మరొకసారి ఆ కూరవండి, ప్యాక్ చేసి ఇవ్వమని కూడా కోరాడట. కాని అర్ధరాత్రి వెప్పా పెట్టకుండా హోటల్ ఖాళీ చేసి వెళ్లిపోవడంతో నెల్లూరు చేపలకు పాకిస్తాన్ అధ్యక్ష భవనంలో ప్రవేశించే భాగ్యం దక్కలేదు.

ఇటువంటి వోప విజపిల భోజనం విషయంలో ఆతిథ్యం ఇచ్చే ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటాయి. ముషారఫ్‌కు సైతం ఒక మెనూ తయారు చేసి ముందుగానే అనుమతికి పంపారు. ఇద్దరు కలినరీ ఎక్స్‌పర్ట్స్ - పాకశాస్త్ర ప్రవీణులు - ముషారఫ్ జిహ్వాచాపల్యం, ఆహార అలవాట్లు, భారతీయతను పరిచయం చేసే అవకాశం తదితరాలన్నిటిని పరిగణనలోకి తీసుకొని, సిఫార్సు చేసిన మెనూలో మన చేపల పులుసు చేటు చేసుకున్నది. హైదరాబాదు హోటళ్లలో ఈ స్పెషల్ ఐటం చాలా కాలం నుంచి ప్రాచుర్యంలో వుంది; ఇప్పుడిక అంతర్జాతీయ స్టార్ హోటళ్లకు చేరుతుంది.

## నెల్లూరుముచ్చట్లు

8వ పేజీ కొరవ

### భరత నాట్య ప్రదర్శన

సింహపురి సంగీత సభ 28తేది టౌన్‌హాల్ లో బాల రామాయణం ఫేం కుమారి స్మితామాధవ్ భరత నాట్య ప్రదర్శనను ఏర్పాటు చేసింది. దుగ్గొట్టి వెంకటరమణయ్య సతీమణి స్వర్గీయ దుగ్గొట్టి ఆదిలక్ష్మమ్మ సంస్మరణార్థం ఏర్పాటు చేసినఈ కార్యక్రమంలో వేద సంస్కృత పాఠశాల హెడ్మాస్టర్ బండి విశ్వనాథం సన్మానించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు.

### మహారాజ ఆక్వాటిక్స్‌కు అవార్డు!

జిల్లాలో స్కాంపీ రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించినందుకు నెల్లూరులోని మహారాజ ఆక్వాటిక్స్ మేనేజింగ్ పార్టనర్ సి.హెచ్.శ్రీకాంత్‌ను ఈ యేడాది ఫిషింగ్ చైమ్స్ జయశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ జాతీయ అవార్డు ప్రకటించింది. 10తేది మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవార్డును ముంబాయిలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నితీష్‌కుమార్, శ్రీకాంత్‌కు స్వయంగా అందించారు.

### ఔన్త్‌టాపర్‌కు సన్మానం

ఈ యేడాది జరిగిన ఔన్త్ పబ్లిక్ పరీక్షల్లో టౌన్‌లో ప్రథమునిగా నిలచిన కె.జె.ఉజ్వల ప్రసాద్‌ను, మూలపేటలోని అన్నదేవుల గోవిందరెడ్డి సరస్వతి సమాజం 22తేది సాయంత్రం సన్మానిస్తుంది. ఈ కార్యక్రమానికి వి.ఆర్.కాలేజి మాజీ తెలుగు శాఖాధిపతి మోపూరు వేణుగోపాలయ్య ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని నిర్వాహకుడు శ్రీధర్ చెప్పారు.

### బోగస్ కార్డులపై విచారణ

రెండు వారాల క్రితం జరిగిన రేషన్‌కార్డులకు బియ్యం, కిరోసిన్ కూపన్ల పంపిణీలో టౌన్‌లోని 12 రేషన్ షాపుల వారు బోగస్ కార్డులు చూపెట్టి పెద్ద మొత్తంలో కూపన్లు పొందారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.రావత్ ఈ షాపులకు స్వయంగా వెళ్లి విచారణ చేసేందుకు 8 మంది ప్రత్యేక అధికారులను నియమించారు. వీరిని లోబరచుకోవడం డీలర్లకు అలవాటే కదా?


అన్ని రకాల మందులు లభించును

వివేకా మెడికల్స్

పాగతోట, నెల్లూరు
ఫోన్: 327691

శ్రీ మనుమసిద్ధినగర్, నెల్లూరు

సంతపేట, మున్సిపల్ ఆఫీస్‌కు అతి దగ్గరలో శరత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా విశాలమైన రోడ్లతో, పుష్కలమైన మంచినీటి వసతిగల నివాసయోగ్యమైన ఇండ్లప్లాట్లు 11, 22, 33 అంకణములలో కలవు. సంప్రదించండి.

ప్రమోటర్స్

J.L.నారాయణ, Ph: 326729, 306203, Cell: 98490-50906

కాంగ్రెస్ పార్టీ ఓటర్లకు కృతజ్ఞతలు

డి.సి.సి. నేత సి.వి. శేషారెడ్డి గారి నాయకత్వంలో, జాతీయ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి, తోటపల్లిగూడూరు జడ్పీటిసి అభ్యర్థిని శ్రీమతి ఎంబేటి హైమావతి ని గెలిపించుకోవడంతో పాటు, మండలం పరిషత్ ఎన్నికలలో ఎదురొడ్డి పోరాడిన ఓటర్లకు, సహకరించిన నాయకులకు, పోటీలో నిలబడ్డ అభ్యర్థులకు కృతజ్ఞతలు.
కాంగ్రెస్ పార్టీకి అండదండలుగా నిలుస్తారని ఆశిస్తూ ...

హుండ్లదశరథరామిరెడ్డి, చిల్లకూరు సుధీర్ రెడ్డి, కావలిరెడ్డి నరేంద్రరెడ్డి, టంగుటూరు శ్రీనివాసులురెడ్డి, గుడ్లూరు వెంకయ్యనాయుడు, టంగుటూరు పద్మనాభరెడ్డి, దువ్వూరు రవికుమార్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, ఎంబేటి బెనర్జీ, మద్దినేటి హరగోపాల్, ముక్కంటి వీరరాఘవయ్య, రంగయ్య; వల్లూరు శ్యామల, కోడూరు చంద్రశేఖర రెడ్డి, వేగూరు శ్రీనివాసులు, తిరుమూరు విజయసేనారెడ్డి

మ్యారేజి సీజన్ సందర్భంగా
సూటింగ్స్, షర్టింగ్స్, జెంట్స్ రెడిమేడ్స్ కొనుగోలుపై
ఉచిత బహుమతులు పొందండి

రూ. 500/- కొనుగోలుపై క్యాష్‌బ్యాగ్ ఉచితం
రూ. 1000/- కొనుగోలుపై ఎయిర్‌బ్యాగ్ ఉచితం
రూ. 2000/- కొనుగోలుపై ట్రావలింగ్ బ్యాగ్ ఉచితం
రూ. 3000/- కొనుగోలుపై సూట్‌కేస్ ఉచితం

ఈ గొప్ప అవకాశం కొద్ది రోజులు మాత్రమే

విమల్ జంక్షన్ కావలివీధి నెల్లూరు. Ph: 325420
•Raymond •Reid & Taylor •Arvind SHIRTING

# ఉదయగిరి నియోజకవర్గ ఓటరు మహాశయులకు



# నా కృతజ్ఞతలు



ఉదయగిరి నియోజకవర్గ

ప్రాదేశిక ఎన్నికలలో

## కాంగ్రెస్ పార్టీ Z.P.T.C. అభ్యర్థులు



**శ్రీ పి. చెంచలబాబు యాదవ్**

ఉదయగిరి ZPTC సభ్యుడు



**శ్రీ అంబటి ముసలారెడ్డి**

మర్రిపాడు ZPTC సభ్యుడు



**శ్రీ గోసు మాలకొండయ్య**

వింజమూరు ZPTC సభ్యుడు



**శ్రీ డి. గురవారెడ్డి**

సీతారామపురం ZPTC సభ్యుడు



గార్లను, మరియు ఉదయగిరి నియోజకవర్గ
పరిధిలోని కాంగ్రెస్ MPTC అభ్యర్థులను
మాపై అభిమానంతో అత్యధిక మెజారిటీలతో
గెలిపించినందుకు ఓటరు మహాశయులకు,
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు,

**నా హృదయపూర్వక కృతజ్ఞతలు.**

భవిష్యత్తులో కూడా మీ సహకారాన్ని ఆకాంక్షిస్తూ ...

మీ

# మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

---

మా మిత్రుడు

# శ్రీ బుట్టి వెంకటకృష్ణా రెడ్డి గారు



అనంతసాగరం ZPTC సభ్యుడిగా

అత్యధిక మెజారిటీతో గెలుపొందిన శుభసందర్భంలో

మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

# మెజారిటీలో ఫస్టు, లాస్టు కాంగ్రెసే!

జిల్లాలోని మొత్తం జిప స్థానాల సంఖ్య 46; అందులో కొండాపురం ఏకగ్రీవంగా తెలుగుదేశం వశమైంది. తతిమా 45 స్థానాలకు కాంగ్రెస్ పోటి పెట్టింది; తెలుగుదేశం 42, బిజెపి 3, సిపిఎం 5, సిపిఐ 2స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాయి. కాంగ్రెస్ 25, తెలుగుదేశం 20, బిజెపి 1 స్థానాల్లో గెల్చాయి. మెజారిటీలకు సంబంధించి ఒక విశేషం వుంది. అత్యధిక మెజారిటీ - 3,139 ఓట్లు; నెల్లూరు రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి సాధించారు. అంతే విచిత్రంగా అత్యల్ప మెజారిటీలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు తడ, గూడూరు రూరల్ స్థానాలలో గెల్చారు. ఈ రెండు చోట్ల మెజారిటి - 39ఓట్లు.

మొత్తం 45 స్థానాలలో ఓట్ల వివరం ఇదీ-

**సీతారామపురం**

దుగ్గిరెడ్డి గురవారెడ్డి (కాం) - 5262; కల్లూరి వెంకటేశ్వరరెడ్డి (టిడిపి) - 4965 మెజార్టీ: *297*

**ఉదయగిరి**

పొన్నెబోయిన చెంచలబాబు (కాం) - 7634; తెల్లజాల వెంకటసుబ్బరాజు (టిడిపి) - 6353; కాకు వెంకటయ్య (సిపిఎం) - 876 మెజార్టీ: *1281*

**వరికుంటపాడు**

ధనియాల రాఘవయ్య (టిడిపి) - 7585; కాకొల్లు వెంకటరత్నం (కాం) - 5334; వేముల మాలకొండయ్య (సిపిఎం) - 696 మెజార్టీ: *2251*

**దుత్తలూరు**

ఏదుపాటి తిరుపాలు నాయుడు (టిడిపి) - 6588; తుమ్మల వెంగయ్య (కాం) - 5318 మెజార్టీ: *1270*

**మర్రిపాడు**

అంబటి ముసలారెడ్డి (కాం) - 9707; రామిరెడ్డి రాధాకృష్ణారెడ్డి (టిడిపి) - 9083; సోమల చిన్న నరసింహారెడ్డి (సిపిఎం) - 1025 మెజార్టీ: *624*

**వింజమూరు**

గోసు మాలకొండయ్య (కాం) - 8818; అన్నంగి రమణయ్య (టిడిపి) - 8304 మెజార్టీ: *514*

**కలిగిరి**

రావుల వెంకటరమణమ్మ (టిడిపి) - 7619; గొట్టిపాటి లక్ష్మీకుమారి (కాం) - 7164 మెజార్టీ: *455*

**కొండాపురం**

బీద రవిచంద్ర (టిడిపి) ఏకగ్రీవం

**కావలి**

దామిశెట్టి శాంతమ్మ (కాం) - 15,057; వాకా మంజుల (టిడిపి) - 14,099; బద్దిపల్లి పరలక్ష్మమ్మ (సిపిఐ) - 473 మెజార్టీ: *958*

**జలదంకి**

ఎట్టేటి సీతారామమ్మ (టిడిపి) - 11,205; వి. వాణి (కాం) - 9,412 మెజార్టీ: *1793*

**బోగోలు**

బీద మస్తానయ్య (టిడిపి) - 12,286; వంకి పెంచలయ్య (కాం) - 10,701 మెజార్టీ: *1585*

**కోవూరు**

పముజుల వెంకటసుబ్బయ్య (కాం) విజేత; పన్నెం సుబ్రహ్మణ్యం (టిడిపి) మెజార్టీ: *512*

**కొడవలూరు**

గుడిసె దాసు (టిడిపి) - 9,505; పాటూరి రవీంద్రబాబు (కాం) - 8,323; జడ్డా మస్తానయ్య (సిపిఎం) - 2,192 మెజార్టీ: *1182*

**విడవలూరు**

ఇండ్ల వజ్రమ్మ (టిడిపి) - 10,956; కొమరగిరి పెంచలమ్మ (కాం) - 8,517 మెజార్టీ: *2,407*

**దగదర్తి**

రామతోటి చిన్నమ్మ (కాం) - 10,618; కర్రా సుబ్బమ్మ (టిడిపి) - 10,124 మెజార్టీ: *494*

**అల్లూరు**

చెంతాటి విజయమ్మ (కాం) - 12,759; గంగపట్నం రిబ్కా (టిడిపి) - 12,239 మెజార్టీ: *520*

**బుచ్చిరెడ్డిపాళెం**

పుట్టా ధనలక్ష్మి (టిడిపి) - 12,509; మోర్లా రామేశ్వరి (కాం) - 12,055; బొట్టా జయమ్మ (సిపిఎం) - 3,887 మెజార్టీ: *454*

**సంగం**

గంగపట్నం చంద్రశేఖరయ్య (టిడిపి) - 9,597; తుంగా దయాకరరెడ్డి (కాం) - 9,414 మెజార్టీ: *183*

**ఆత్మకూరు**

చెరుకూరు పద్మావతమ్మ (కాం) - 14,459; శృంగవరపు సుభాషిణి (టిడిపి) - 13,480 మెజార్టీ: *979*

**ఎ.ఎస్.పేట**

గువ్వల జయమ్మ (కాం) - 9,056; సానం లక్ష్మీనారాయణమ్మ (టిడిపి) - 7,713 మెజార్టీ: *1343*

**అనంతసాగరం**

బుట్టి వెంకటకృష్ణారెడ్డి (కాం) - 11,422; మునగపాటి వెంకట సుబ్బ రాజు (టిడిపి) - 11,199 మెజార్టీ: *223*

**ఇందుకూరుపేట**

కైలాసం ఆదిశేషారెడ్డి (టిడిపి) - 13,164; పొన్నెబోయిన చెంచుబాలకృష్ణ (కాంగ్రెస్) - 12,519 మెజార్టీ: *652*

**తోటపల్లిగూడూరు**

ఎంబటి హైమావతి (కాం) - 9,967; బచ్చు పద్మావతి (టిడిపి) - 9,289 మెజార్టీ: *678*

**నెల్లూరు రూరల్**

రాచాల రవికుమార్ (కాం) - 18,523; తాతా నాగేశ్వరరావు (టిడిపి) - 15,384; పముజుల దశరథరామయ్య (సిపిఐ) - 9,576 మెజార్టీ: *3,139*

**వెంకటాచలం**

గుమ్మడి శ్రీనివాసులు (టిడిపి) - విజేత; కొత్తు మల్లికార్జున (కాం) మెజార్టీ: *1,709*

**ముత్తుకూరు**

ఆలపాక పద్మ (కాం) - విజేత; బొనగి ఇంద్రావతమ్మ (టిడిపి) మెజార్టీ: *533*

**పొదలకూరు**

రావుల అంకయ్యగౌడ్ (కాం) - 16,202; వెంపులూరు పుల్లయ్య గౌడ (టిడిపి) - 13,270 మెజార్టీ: *2,932*

**చేజర్ల**

కొమ్మి ప్రమీలాదేవి (టిడిపి) - 10,533; రావి భారతమ్మ (కాం) - 9,363 మెజార్టీ: *1,170*

**కలువాయి**

అల్లంపాటి సంధ్య (టిడిపి) - 11,462; చల్లా ప్రేమలత (కాం) - 9,013 మెజార్టీ: *2,449*

**రాపూరు**

బత్తిన పట్టాభిరామిరెడ్డి (కాం) - 11,275; పాపకన్ను రాజశేఖరరెడ్డి (టిడిపి) - 10,510 మెజార్టీ: *765*

**సైదాపురం**

ఏకోలు వెంకటయ్య (కాం) - 12,202; ఏటగిరి రవీంద్ర (టిడిపి) - 10,780 మెజార్టీ: *1,422*

**గూడూరు**

సూళ్లూరు చిరంజీవి (కాం) - 11,548; గోవిందు ఈశ్వరయ్య (టిడిపి) - 11,509 మెజార్టీ: *39*

**మనుబోలు**

చిట్టమూరు పద్మనాభారెడ్డి (కాం) - విజేత; పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి (టిడిపి); కటికల వెంకటేశ్వర్లు (సిపిఎం) మెజార్టీ: *103*

**చిల్లకూరు**

గాలి చెంచుకృష్ణయ్య (టిడిపి) - విజేత; మేకల మేకలయ్య (కాం) మెజార్టీ: *972*

**వాకాడు**

నేదురుమల్లి ఉదయభాస్కరరెడ్డి (కాం) - 9,223; కోడూరు వెంకటసుబ్బా రెడ్డి (టిడిపి) - 6,338 మెజార్టీ: *2,885*

**కోట**

వల్లం మల్లికార్జునరావు (టిడిపి) - విజేత; మిజూరు చెంగయ్య (కాం) మెజార్టీ: *579*

**చిట్టమూరు**

ఈగా పోలమ్మ (కాం) - విజేత; సాతేటి శాంతి (టిడిపి) మెజార్టీ: *2,033*

**నాయుడుపేట**

రాయపాటి వీరరాఘవయ్య (టిడిపి) - విజేత; షైలారి శ్రీనివాసులు (కాం) మెజార్టీ: *1,255*

**పెళ్లకూరు**

గంగాలత్తిప శ్రీలక్ష్మి (కాం) - విజేత; కొడిపల్లి లక్ష్మీదేవి(టిడిపి) మెజార్టీ: *3,088*

**ఓజిలి**

పొట్లపాటి కస్తూరయ్య (టిడిపి) - విజేత; గొడుగు జయరామయ్య (కాం) మెజార్టీ: *389*

**సూళ్లూరుపేట**

సన్నాయి ఆసండి (కాం) - 14,463; పిట్ల సుబ్రహ్మణ్యం (టిడిపి) - 12, 635 మెజార్టీ: *1,828*

**దొరవారిసత్రం**

ఇట్టగుంట వెంకటరత్నయ్య (టిడిపి) - 8,056; గుర్రం మస్తానయ్య (కాం) - 7,951 మెజార్టీ: *105*

**తడ**

ఆరోగ్యస్వామి తొండా (కాంగ్రెస్) -9,639; నూలేటి వెంకటరమణయ్య (టిడిపి) - 9,600 మెజార్టీ: *39*

**వెంకటగిరి**

రాందాస్ బీరం (టిడిపి) - 16,688; చెలికం శంకరరెడ్డి (కాం) - 15,192 మెజార్టీ: *1,496*

**బాలాయపల్లి**

వెందోటి సొజన్యారెడ్డి (కాం) విజేత; ఇందూరు విజయభారతి (టిడిపి) మెజార్టీ: *1,157*

**డక్కిలి**

అత్తి కృష్ణయ్య (టిడిపి) - 10,429; వేణుగోపాల్ కోలపూడి (కాం) - 9,279 మెజార్టీ: *1,150*


**జమీన్‌రైతు చందా**

సంవత్సరానికి రూ.100లు
విదేశాలకు రూ.750లు



**శుభాభినందనలు**

The Andhra Sales Tax Practitioners & Consultants Association

14.7.2001 తేది తిరుపతిలో జరిగిన సమావేశంలో

రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభసందర్భంలో

**శ్రీ A.V.S. కృష్ణమోహన్ గారికి**

మా హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ,
ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తున్నాము.

P. RAMACHANDRA RAO
Pavani Tax Consultants,
Nellore, Ph: 334993

P. SURESH KUMAR
Junior Inspector, Co-op. Dept.,
Nellore

ARUN ENTERPRISES, IRAWAN BRAND AQUA FEED
JAMES GARDEN, NELLORE. Ph: 338239

శ్రీరస్తు! **నూతన ప్రారంభం** శుభమస్తు!!



**శాంతి కళ్యాణ మండపం**

వినాయక హాలు ప్రక్కన, ట్రంకురోడ్డు, నెల్లూరు

22.07.2001 తేది ఉదయం 9.00 గంటలకు ప్రారంభోత్సవం

**ముఖ్య ఆహ్వానితులు**

గౌ. శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు, ఎమ్మెల్యే, నెల్లూరు
గౌ. డా. పి.వి. రత్నం గారు, MA, Ph.L., ఎమ్మెల్యే, సూళ్లూరుపేట
గౌ. శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు, ఎమ్మెల్యే, రాపూరు
గౌ. శ్రీ యం. శ్రీధరకృష్ణారెడ్డి గారు, కౌన్సిలర్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు
గౌ. శ్రీ జి. లక్ష్మణ గారు, డిప్యూటి కమీషనర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్స్ గుంటూరు

మీ బాబు వెంకటేశ్వర రావు

శాంతి హైరర్స్, సంతపేట, ఫోన్: 331499
శాంతి హైరర్స్, దర్గామిట్ట, టి.టి.డి. ఎదురుగా, ఫోన్: 345565, Cell: 98481-70443

# వింతల్లోకే వింతలు - కోవూరు, కోట విజయాలు!

### ఓడిగెల్చిన కాంగ్రెస్

జలదంకి మండలంలో మాత్రం విచిత్ర పరిస్థితి. మొత్తం 11 స్థానాలలో తెలుగుదేశానికి 6 వచ్చాయి. కాని ఇది బిసి రిజర్వుడు; దేశం పక్షాన గెల్చిన వారిలో బిసిలెవరూ లేరు. కాంగ్రెస్ అభ్యర్థులలో ముగ్గురు బిసిలు విజయం సాధించారు. అందువల్ల మెజారిటీ తెలుగుదేశానికైనా - మండలాధ్యక్షత కాంగ్రెస్‌కు లభించబోతున్నది.

### బోగోలులో అరకోటి ఖర్చు

అల్లూరు నియోజకవర్గంలోని బోగోలు మండలంలో జరిగిన ఎన్నికల తీరు - రాజకీయాలలో ప్రవేశించాలనుకొనే యువతరానికి వెన్నులో చలి పుట్టించేట్లు వుండింది. మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి అనాలోచిత ప్రతిష్టకు పోయి, తమ జిప ఛేర్మన్ ప్రతిపాదిత అభ్యర్థి బీదరవిచంద్ర సోదరుడు మస్తానరావును ముగ్గులోకి దింపాడు. కాంగ్రెస్ తరపున పోటీ చేసిన వంకి పెంచలయ్య - ప్రచారం మధ్యలోనే వెనక్కు తగ్గినా - మస్తానయ్య మాత్రం తాను వ్యాపారంలో చూపే స్పీడు ప్రదర్శించాడు. కట్టలు కట్టలుగా తెచ్చిన కరెన్సీ నోట్లు కరపత్రాల వలె ఎగిరిపోయాయి. ఈ ఒక్క మండలంలో ఖర్చు అర కోటికి దగ్గరగా వుండిందని వినికిడి. ఈ మొత్తం రాజకీయాలలో రాదల్చేవారి గుండెలు గుభిల్ మంటాయనడంలో వింత ఏమి వుంది?

### కోవూరులో కాంగ్రెస్‌గెలుపు - ఈ దశాబ్ది వింతల్లోవింత!

కోవూరు జిప స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఫముజుల వెంకట సుబ్బయ్య గెలుపొందాడు. నిజంగా ఆశ్చర్యకర పరిణామం ఇది. కోవూరులో దాదాపు జీవచ్ఛవం వలె తయారై వుంది కాంగ్రెస్ పార్టీ. అక్కడి పరిస్థితులటువంటివి. చేవూరు దేవకుమార్‌రెడ్డికి నియోజకవర్గ పెత్తనం అప్పచెప్పినా - ఫలితం మాత్రం ఆయనకెప్పుడూ దక్కడం లేదు. కాంగ్రెస్ గెల్చే వాతావరణం ఏర్పడినప్పుడల్లా టిక్కెట్ ఇతరులు తన్నుక పోవడం రివాజైపోయింది. ఒకసారి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మరొకసారి జెకె.రెడ్డి టిక్కెట్ ఎగరేసుక పోయారు. శ్రీనివాసులురెడ్డి వెంట వుండిన కాంగ్రెస్ వాదులందర్నీ ఆయన కుమారుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన్నుక పోయాడు. ఆ తర్వాత జెకె.రెడ్డి విషయంలోనూ అదే జరిగింది. ప్రతిసారి నిరుత్సాహం ప్రక్కనబెట్టి పార్టీ కార్యకర్తలను తిరిగి సమకూర్చుకోవడం చిన్న పని కాదు. ఈ విషయంలో ఎవరైనా దేవకుమార్‌రెడ్డి పరిస్థితిని సానుభూతితో అర్థం చేసుకోవడం న్యాయం. అధికారం వెంట మాత్రమే జనం నడిచే రోజులలో ఎప్పుడూ ప్రత్యక్ష పదవీ యోగం పొందని వ్యక్తి పార్టీని బ్రతికించాలను కోవడం పొరపాటు.

తెలుగుదేశం ఎమ్మెల్యే ప్రసన్న - జనాకర్షణలో తండ్రిని మించిన తనయుడై పోయాడు. అవినీతి ఆరోపణలు, అహంభావ ప్రవర్తన వంటివి ఎన్ని

జి.పి.
ఎన్నికల సమీక్ష
(6వ పేజీ కొరవ)

వున్నా - నియోజకవర్గంలో మాత్రం ఆయన బలం పటిష్టం. తెలుగు దేశం పార్టీని సుస్థిరం చేశాడు.

ఈ నేపథ్యంలో నుంచి చూస్తే - కోవూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు నిజంగా వింత కదా? ఒక్క కోవూరే కాదు - కొడవలూరు, సంగంలోనూ దాదాపు గెలుపుకు దగ్గరగా వచ్చింది కాంగ్రెస్ పార్టీ. సంగంలో తుంగా దయాకరరెడ్డి గట్టి కృషి చేశాడు. కాంగ్రెస్‌వాదుల నుంచి సరైన సహకారం అంది వుంటే గెల్చి వుండేవాడు కూడా! కాని కొడవలూరు పరిస్థితి అది కాదు. అభ్యర్థిని నిలబెట్టడం తప్ప సీరియస్ ప్రయత్నమేదీ జరగలేదిక్కడ. అయినా ఈ రెండు స్థానాలూ కేవలం 180 ఓట్ల తేడాతో కోల్పోయింది కాంగ్రెస్. కొడవలూరులో ఎంపిటిసి స్థానాలు చెరిసమంగా దక్కాయి; సంగంలో ఒక్కటే స్థానం తేడా! గొప్ప విషయమే ఇది!

కోవూరులో కాంగ్రెస్ గెలుపుకు - టౌన్‌లో జరిగిన రోడ్డు విస్తరణ ఒక కారణమని చెప్తున్నారు. ఎమ్మెల్యే వుండి కూడా తమ ఇళ్లు కూలగొడుతుంటే పట్టించుకోలేదని అలిగిన టౌన్ పౌరులు కసితో కాంగ్రెస్‌ను వరించారని ఒక వాదం. కొడవలూరులో అటువంటి ఫీషాలేమీ లేవు. నియోజకవర్గంలో తెలుగుదేశం పతనానికి సూచిక ఈ ఎన్నికల ఫలితం. ప్రసన్న అదృష్టం బాగుండి, పరువు దక్కింది కాని - కాంగ్రెస్ నేతలు కొంచెం శ్రద్ధ చూపి వుంటే మూడుస్థానాలు గోవిందకొట్టి వుండేవి. దేవకుమార్‌రెడ్డి - తన సమర్థత నిరూపించుకొనేందుకు దొరికిన అవకాశాన్ని తన చేతులతోనే పాడుచేసుకున్నాడు. రాజకీయాలలో చిత్తశుద్ధి చాలా అవసరం.

### మరీ విచిత్రం - కోట!


కోవూరులో గెలుపే ఒక వింత అనుకొంటే - కోటలో మండలాధ్యక్ష పదవికి పరిపడా ఎంపిటిసి స్థానాల మెజారిటీ సాధించి జిల్లా యావత్తును విస్మయపరిచింది కాంగ్రెస్ పార్టీ. కోట అంటే నల్లపరెడ్డుల నిజంగానే కంచుకోట. గత సలక్షి, యాక్షిపల్లుగా వారి మాట జవదాటి ఎరుగరు అక్కడి ఓటర్లు. పార్టీలతో నిమిత్తం లేకుండా వారిని అనుసరించడం సాంప్రదాయం. చాలా గ్రామాలలో ప్రత్యర్థులకు పోలింగ్ ఏజంట్ సైతం దొరకరు. కోటలో పాగా వేయడానికి నీదురుమల్లి జనార్దనరెడ్డి చేయని ప్రయత్నం లేదు. నల్లపరెడ్డి కుటుంబానికి చెందిన జగన్మోహన్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకొని కూడా ఒక ప్రయోగం చేశాడు. కాని అవేవీ ఫలించలేదు.


ఈసారి ఆ బాధ్యత - హోటల్ డిఆర్ ఉత్తమ అధినేత ధనుంజయరెడ్డికి అప్పచెప్పాడు. అదృష్ట దేవత ఆయన్ను వరించినట్లుంది - నల్లపరెడ్ల కోటను బద్దలు చేశాడన్న గుర్తింపు లభించింది.


జిప స్థానం సైతం కాంగ్రెస్ కే రావలసిందిక్కడ. కేవలం 579 ఓట్ల తేడాతో తప్పిపోయింది. ఈ దశాబ్దానికి ఒక మోస్ట ఎన్నికల వార్తగా పరిగణించవలసిన గెలుపు - కోట మండలాధ్యక్ష పదవి!

కొరవ 8-A పేజీలో



## వాకాడు మండల ఓటర్లకు కృతజ్ఞతాంజలి







వాకాడు మండల M.P.T.C., Z.P.T.C. ఎన్నికలలో
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చి
మీకు సేవచేసే భాగ్యం కల్పించినందుకు
ఓటరు మహాశయులకు, సహకరించిన కార్యకర్తలకు,
కాంగ్రెస్ పార్టీ నాయకులకు
మా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు తెలుపుకుంటున్నాము.



**నేదురుమల్లి ఉదయశేఖర్ రెడ్డి**
వాకాడు మండల Z.P.T.C. సభ్యుడు

# కృతజ్ఞతాభివందనములు



ఆత్మకూరు నియోజక వర్గం
నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా
ఎన్నికైనా పార్టీలకతీతంగా
నియోజకవర్గ అభివృద్ధికి
చేస్తున్న కృషికి గుర్తింపుగా
స్థానిక సంస్థలు
ZPTC, MPTC ఎన్నికల్లో
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను
అత్యధిక మెజారిటీతో
గెలిపించిన నియోజక వర్గ
ఓటరు మహాశయులకు,
కాంగ్రెస్ కార్యకర్తలకు,
నాయకులకు, నా హృదయ
పూర్వక కృతజ్ఞతాభివందనములు
తెలియజేస్తూ, భవిష్యత్తులో
కూడ మీ నుండి
ఇదే విధమైన సహాయ,
సహకారాలు లభించాలని
కోరుకుంటూ ...

మీ

## బొల్లినేని కృష్ణయ్య నాయుడు

ఆత్మకూరు శాసనసభ్యులు

# మూసపాత్రల మురికి వదిలిస్తా

## బాలకృష్ణ

వరుసగా చిత్రాలన్నీ అపజయం పాలౌతున్నప్పుడు `సమరసింహారెడ్డి' చిత్రం తెలుగు చిత్రసీమతో సంచలన విజయం సాధించి బాలకృష్ణ రేంజ్‌ను పెంచింది. మళ్లీ ఫ్లాపుల పరంపరలో నరసింహనాయుడు చిత్రం విడుదలై వంద సెంటర్లలో వందరోజులాడింది. మామూలు చిత్రాలకు బాలకృష్ణ తగడనే వాదన బయలుదేరిన విషయం ఆయన దగ్గర ప్రస్తావిస్తే ఈ విషయం కాస్త నిజమేనన్నారు. రౌడీ ఇన్స్‌పెక్టర్, సమరసింహారెడ్డి, నరసింహనాయుడు చిత్రాల్లో ఎమోషనల్ రోల్స్ చేశాను. ఈ ఎమోషనల్ డ్రామా నుంచి బయట పడాలనుకొంటున్నా. అందుకే `భలేవాడి బాసూ'లో పూర్తి వినోదాత్మక పాత్రలో నటించినట్లు చెప్పారు. మల్టీ స్టారర్స్ చిత్రాల్లో నటించడం ఇష్టం లేదని; వచ్చేయేడాది ఒక చిత్రానికి దర్శకత్వం వహిస్తానని బాలకృష్ణ చెప్పారు.

### అమ్మోరు పాత్రను మరవలేను!

సహజంగా తాను నటించిన సినిమా తెరపై చూసుకొంటే స్పందించ డమనేది జరగదని నటి సౌందర్య

తరువ 14వ పేజీలో



కొండవీటి సింహాసనం చిత్రంలో సౌందర్య, మోహన్‌బాబు

# సెహభాష్! రెహమాన్!!

## గురువును మించిపోయాడు

1987లో సంగీత దర్శకుడు ఇళయరాజా వద్ద కీ బోర్డు ప్లేయర్‌గా చేరిన రెహమాన్ గడచిన 14ఏళ్లలో గురువును మించిన శిష్యునిగా ఎదిగి పోయాడు. ఇటీవల `లగాన్' చిత్రానికి రెహ్మాన్ కూర్చిన సంగీతం చర్చనీయంశ మయ్యింది. స్వాతంత్ర్యానికి పూర్వకాలం నాటి కథకు అప్పటి స్థానికతకు ప్రాధా న్యం ఇచ్చే రీతిలో జానపద శైలిలో రెహ్మాన్ కూర్చిన బాణీలు చాలా సహ జంగా, సుందరంగా చిత్రానికి అమరి నిండుతనం చేకూర్చాయి. 1992లో రోజా చిత్రానికి సంగీతం కూర్చుతో రెహ్మాన్ ఎంతో ఎత్తు ఎదిగిపోయాడు. రంగీలా చిత్రం సంగీతపరంగా సృష్టిం చిన సంచలనం అంతా ఇంతా కాదు. రెహ్మాన్ తన తొలి ఆల్బం `మా తుఝే సలామ్'ను రూపొందించినప్పుడు సోనీ మ్యూజిక్ ఎంటర్‌టైన్‌మెంట్ అతడి చేత మూడుసార్లు ఒప్పందం కుదుర్చుకొని 20దేశాల్లో మార్కెట్ చేసింది. 1999లో పాప్ రారాజు మైఖెల్ జాక్సన్ జర్మనీ లోని మ్యూనిచ్‌లో ఒక స్టేజ్ ప్రోగ్రామ్‌లో రెహ్మాన్‌తో కలసి ప్రదర్శన ఇచ్చాడు. దిల్‌సే, తాల్ చిత్రాల్లో రెహ్మాన్ ట్యూన్లను విని ప్రభావితుడైన ప్రఖ్యాత సంగీత కారుడు సర్ ఆండ్రూ లాయిడ్ వెబ్బర్ అతనితో కలసి బాంబే డ్రీమ్స్ అనే మ్యూజిక్ ఆల్బమ్‌కు కలసి పనిచేశాడు. జనగణమన - 2000ల పేరిట రెహ్మాన్ రూపొందించిన క్యాసెట్ రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ స్వయంగా ఆవిష్కరిం చారంటే రెహ్మాన్ సంగీత గొప్పతనాన్ని అట్టే అర్థం చేసుకోవచ్చు.

### ఇళ్లపై దాడులతో వరించిన పదవులు

తమిళనాడులో అన్నాడిఎంకె - డిఎంకెల మధ్య రేగిన గొడవ పలు దాడులకు పురిగొల్పింది. జయలలితకు వ్యతిరేకంగా ప్రచారంలో పాల్గొన్న శరత్ కుమార్, రాధిక ఇళ్లపై రాళ్లవర్షం కురి సింది. అదేవిధంగా జయలలితకు మద్దతు పలికిన హాస్యనటుడు ఎన్.ఎన్. చంద్రన్ ఇంటిపై పెట్రోల్ బాంబులు పడ్డాయి. ఈ వార్తలు సినీవర్గాలను కలవ రపెడుతున్న నేపథ్యంలో తమిళనాడులో రాజ్యసభకు ఖాళీ అయిన స్థానాల్లో డిఎంకె తరఫున శరత్‌కుమార్, అన్నా డిఎంకె తరఫున ఎస్.ఎస్.చంద్రన్లు నామినేషన్లు వేసి ఏకగ్రీవంగా ఎమ్పీల య్యారు. ఇళ్లపై దాడులతో మొత్తం మీద నటులిద్దరికీ పదవులు దక్కాయనవచ్చు.

# మళయాళంలో 'మాన్య'మేళం

## హైదరాబాదు సినిమా వార్తలు

బ్యాచిలర్స్ చిత్ర హీరోయిన్ మాన్య తెలుగమ్మాయి. బ్యాచిలర్స్ విజయం సాధించినా తెలుగులో ఆమెకు అవకాశాలు రాలేదు. కాని మళయాళంలో అగ్రనటులు మమ్ముట్టి, జయరాజ్‌ల సరసన ప్రస్తుతం నటిస్తోంది. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ నేను మళయాళ చిత్రాలలో నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. మమ్ముట్టి సరసన నటిస్తానని కలలో కూడా ఊహించలేదు. అంత గొప్ప నటుడితో నటించడం నిజంగా నా అదృష్టమే. తెలుగు చిత్రాల్లో చెల్లెలి పాత్రలతో నా కెరీర్‌ను ప్రారంభిం చాను. బ్యాచిలర్‌తోపాటు కొన్ని చిత్రాల్లో హీరోయిన్‌గా నటించాను. చిన్న చిత్రాల హీరోయిన్ అనేమో నిర్మాతలు నా మీద చిన్నచూపు చూశారు. అయితే తెలుగు సినిమాలకు నేను దూరం కాదల్చుకోలేదు. మంచి అవకాశాలు వస్తే తప్పకుండా నటిస్తానని మాన్య స్పష్టం చేసింది.

### బాలీవుడ్‌లో పొంగి పొర్లుతున్న దేశభక్తి

బాలీవుడ్‌లో తయారైన లగాన్, గదర్ చిత్రాలు రెండూ ఏక కాలంలో విడుదలైనా కలెక్షన్లలో కనకవర్షం కురిపిస్తున్నాయి. అమీర్‌ఖాన్ స్వయంగా పర్యటించి పబ్లిసిటీ ఇవ్వడం లగాన్‌కు, ఒక మత్స్యులు రెచ్చిపోయి గలభా సృష్టిం చడం గదర్‌కు బ్రహ్మాండమైన ప్రచారం వచ్చింది. దేశభక్తి చిత్రాలకు హిందీలో ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంది. 1920లో శాంతారామ్ తీసిన ఉదమ్‌కార్, 1930లో వచ్చిన ఆనందమఠ్, 1940 లో వచ్చిన షహీద్, సమాధి చిత్రాలు స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజలను ఉత్తేజితులను చేశాయి. మనోజ్‌కుమార్ తీసిన ఉపకార్, క్రాంతి, మణిరత్నం తీసిన రోజా, బొంబాయి, కమల్‌హాసన్ తీసిన హిందూస్థానీ, హేరామ్, మిలటరీ నేపథ్యంలో రూపుదిద్దుకొన్నాయి. బోర్డర్, పుకార్, మేజర్‌సాబ్, రెప్యూజీ ఈ కోవలోనివే. హిందీ చిత్రాలకున్న జాతీయ మార్కెట్ వల్ల, సరిహద్దుల్లో వాస్తవికతను హిందీ చిత్రాల్లో మాత్రమే బాగా చూపగల అవకాశం వున్నందున హిందీలో ఏ కాస్త సిన్సియర్‌గా దేశభక్తి చిత్రం తీసినా అది గ్యారంటీగా హిట్ అవుతుంది. సరిహద్దులు మిలటరీ నేటివిటీ లేనందువల్ల ఈ టైప్ చిత్రాలు తెలుగు, తమిళాల్లో అంతగా మెప్పించ లేవు.

### హీరోయిన్‌కు కడుపు నొప్పితో కష్టాలు!


బాలీవుడ్ తోపాటు, తెలుగులో పలు చిత్రాల్లో బుక్ అయిన లీసారే ఈ మధ్య షూటింగుల్లో కడుపునొప్పితో అల్లాడి పోయింది. షూటింగులు ఎగ్గొ ట్టను లీసారే నిజజీవితంలోనూ నటిస్తుం దని నిర్మాతలు సణిగినా, డాక్టర్లు అది 24గంటల కడుపు నొప్పని తేల్చారు. ఆపరేషన్ కూడా చేసి రెండు నెలలు రెస్ట్ తీసుకోవాలన్నారు. గ్లామర్ హీరోయిన్‌కు ఆపరేషన్ చేస్తే పొట్ట మీద గాట్లతో ఆమె అందాలను ఎలా తెరకెక్కించాలని పలువురు నిర్మాతలు లబోదిబో మంటున్నారు.

### అదృష్టం అందర్నీ వరించదు!

అదృష్టం అందర్నీ వరించదం టున్నారు హీరో భానుచందర్. దీన్ని గూర్చి వివరిస్తూ పాజీ అనే వ్యక్తి నాదేశ ద్రోహులు చిత్రం మళయాళ డబ్బింగ్

తరువ 14వ పేజీలో


# కృతజ్ఞతలు













నెల్లూరు రూరల్ మండల జడ్పీటిసి, ఎమ్పీటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను

కందమూరు - చినపెంచలయ్య, కొత్తూరు - పి. ఆదిశేషయ్య, పెనుబర్తి - యు. రాధిక, మాదరాజుగూడూరు - వెంకటేశ్వర్లు, వావిలేటిపాడు - కె. సరోజనమ్మ, చింతారెడ్డిపాళెం - ఆనం జయకుమార్ రెడ్డి, పెదచెరుకూరు - యం. శేషారెడ్డి, గుడిపల్లిపాడు - చేపూరు అనసూయమ్మ, నారాయణరెడ్డిపేట - పి. పుల్లమ్మ, నవలాకులగార్డెన్స్ - టి. శ్రీనివాసులు, పాత్లపాళెం - పూని పద్మమ్మ వెల్లంటి - రాజేశ్వరి (స్వ), కోడూరుపాడు - వెంకయ్య (స్వ) అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఓటరు మహాశయులకు,

ఈ విజయానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

**రాచాల రవికుమార్ యాదవ్**, నెల్లూరు ZPTC సభ్యుడు

# వారఫలాలు


21-7-2001తేది నుండి 27-7-2001తేది వృషభంలో శని; మిథునంలో బుధ, గురు, శుక్ర, రాహువులు; కర్కాటకంలో రవి, 27 నుండి బుధుడు; వృశ్చికంలో కుజుడు; ధనుస్సులో కేతువు.



## మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం)

కొత్త నిర్ణయాలు జరుగవచ్చును. దూర ప్రయాణాలు, బంధుమిత్రులను కలుసుకొనడం, ఆర్థిక పరిస్థితి బాగుపడి ఆదాయం పెరగడం ఉంటుంది. పనులు అనుకూలం కాగలవు. తగాదాలు, తప్పు వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి. కుటుంబ సభ్యుల మధ్య అవగాహన లోపం ఉంటుంది. పెట్టుబడులు, వ్యవసాయ రంగంలో కొద్ది ఇబ్బందులు, నష్టాలుండవచ్చును. స్థిరాస్తులు, వాహనాల కొనుగోలు పనులు సాగవచ్చు.



## వృషభం

(కృత్తిక2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)

ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ వ్యక్తులతో అవగాహన, ఆరోగ్య లోపం కొద్దిగా ఉండటం, విలువైన వస్తువులు కొనడం, పనులు అనుకూలంగా జరగడం, సమస్యలు పరిష్కారం కావడం జరుగుతుంది. కొత్తవారిని కలుసుకుంటారు. రావలసిన బాకీలు కొంత వరకు లభించవచ్చును. రాజకీయంగా బలం పెరుగుతుంది.



## మిథునం

(మృగశిర3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థికంగా పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం పెరిగినా ఖర్చులు పెరుగుదల తప్పదు. అధికారుల సహకారం బాగుంటుంది. రావలసిన బాకీలు, అప్పు కొరకు ప్రయత్నాలు సరిగా సాగవు. ఉద్యోగార్హులకు అవకాశాలు రావచ్చును.



## కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేషలు)

వృత్తి, వ్యాపార రంగాలలో పెరుగుదల ఉండినా, ఖర్చులు ఎక్కువ కాగలవు. ఆర్థికలావాదేవీలలో చిక్కులు, తగాదాలు రావచ్చును. తొందర ఎక్కువగా ఉంటుంది. మంచి వ్యాపార, ఆదాయ అవకాశాలు దెబ్బతినవచ్చును. ఉద్యోగార్హులకు నిరాశ, వస్తు నష్టం, దూర ప్రయాణాలు జరుగుతాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో సమస్య రావచ్చును. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. వారాంతంలో ప్రయాణాలు, శుభవార్తలు వినడం జరుగుతుంది.



## సింహం

(మఖ; పుబ్బ; ఉత్తర 1వ పాదం)

పనులు అనుకూలంగా జరుగుతాయి. కుటుంబ సౌఖ్యం తక్కువ. ఆదాయం పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో మంచి అవకాశాలు వస్తాయి. నూతన వస్తువులు, వాహన కొనుగోలు జరుగవచ్చును. వ్యవసాయదారులకు బాగుంటుంది. ఉద్యోగార్హులకు అవకాశాలు లభిస్తాయి. రాజకీయంగా పలుకుబడి గుర్తింపు ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.



## కన్య

(ఉత్తర2,3,4పాదాలు; హస్త; చిత్త1,2పాదాలు)

వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం బాగుంటుంది. ఆర్థిక ప్రయత్నాలు, వ్యాపార అవకాశాలు పెరుగుతాయి. అధికారుల అనుకూలత, అనుకున్న పనులు నెరవేరడం, విద్యాప్రగతి బాగుంటుంది. శుభవార్తలు వింటారు. బంధువులకు అనారోగ్యం కలుగుతుంది. ఉద్యోగార్హులకు అవకాశాలుంటాయి.

## పంచాంగం

### ముహూర్తాలు

తేది 25 బుధవారం ఉదయం 10.19 గంటలకు కన్యాలగ్నాన గృహారంభ, వ్యాపారాలకు. బుధవారం రాత్రి 9.48 గంటలకు మీనలగ్నాన వివాహాలకు.
తేది 26 గురువారం ఉదయం 10.15 గంటలకు కన్యాలగ్నాన గృహారంభ, వ్యాపారాలకు సముహూర్తాలున్నాయి.

### జూలై తిథులు

శ్రావణ శుక్ల

తేది21శని పాడ్యమి రా11.20గం.వ
తేది22ఆది విదియ రా8.58గం.వ
తేది23సోమ తదియ సా6.30గం.వ
తేది24మంగళ చతుర్థి సా4.10గం.వ
తేది25బుధ పంచమి ప 1.40 గం.వ
తేది26బెస్త షష్ఠి ప11.30గం.వ
తేది27శుక్ర సప్తమి ఉ9.40 గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,



## తుల

(చిత్ర3,4పాదాలు,స్వాతి, విశాఖ1,2,3పాదాలు)

పనులు నిదానంగా జరిగి ఆందోళన కలిగిస్తాయి. ఆరోగ్య లోపం కూడా కొంత బాధిస్తుంది. తొందరపాటు నిర్ణయాలు జరగకుండా జాగ్రత్తపడాలి. కుటుంబ విషయాలలో మీ మాట చెల్లుబాటు కాదు. వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం బాగుంటుంది. వ్యవసాయ రంగంలో ఆదాయం కొంత మేలుగా అనిపిస్తుంది. రాజకీయ రంగాల వారికి కొంత మేర అనుకూలత, లాభం ఉంటుంది. ఉద్యోగులకు విశేషాలు లేకుండా జరిగిపోతుంది.



## వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆర్థిక పరిస్థితి, ఆదాయం పరిగా ఉండదు. ఇతరులతోగాని, కుటుంబ సభ్యులతోగాని అభిప్రాయభేదాలు రావచ్చును. అనుకున్న పనులు సరిగా జరుగవు. అవసరాలకు అప్పు చేయడం, ఉద్యోగార్హులకు నిరాశ, పాత కేసులు తిరగతోడడం జరుగవచ్చును. ఉద్యోగులకు స్థానమార్పులు, అధికారుల వల్ల ఇబ్బందులు కలుగుతాయి. వారం ప్రారంభంలో అనుకోని ప్రయాణాలు జరుగుతాయి. విద్యాప్రగతి బాగుంటుంది.



## ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)


అవసరాలకు డబ్బు లభించి పనులు జరిగిపోతాయి. అదనపు సంపాదన బాగుంటుంది. ఆస్తి వ్యవహారాలు కొంత చికాకు కలిగించవచ్చును. అప్పులు ఆశించేవారికి అందుతాయి. కొత్త వ్యాపార, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించగలవు. పారిశ్రామిక, సాంకేతిక వర్గాల వారికి దూర దేశావకాశాలు, పెట్టుబడులకు అవకాశాలు వస్తాయి. రాజకీయ వర్గాలకు ఇబ్బందులు, పేర్లు స్థిరాస్తులపై సామాన్య లాభాలు, వ్యవసాయదారులకు కొద్ది నష్టం కలుగవచ్చును. ఉద్యోగులు, అధికారులతో జాగ్రత్త. బంధువుల అనారోగ్యవార్తలు వినడం, విద్యాప్రగతి బాగుంటుంది.



## మకరం

(ఉత్తరాషాఢ2,3,4పాదాలు, శ్రవణ,ధనిష్ఠ1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి పెరుగుదల నిదానంగా సాగుతుంది. ఆశించినంత ఆదాయం రాదు. తగాదాలు, పేచీలు పరిష్కారం చేసుకొనండి, శాస్త్ర, సాంకేతిక వర్గాల వారికి ఉద్యోగ లాభం. అధికారులకు విధి నిర్వహణలో గుర్తింపు ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం, శుభకార్య నిర్వహణ నిర్ణయం కావడం జరుగవచ్చును. చేపట్టిన పనులను పూర్తి చేస్తారు. కొత్త వస్తువులు కొనడం, ఇతరులకు ధన, వస్తు రూపంలో సహాయపడటం జరుగుతుంది.



## కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగుండి అన్ని వర్గాల వారికి ఆదాయం బాగుంటుంది. కుటుంబ, బంధువులతో వ్యవహారాలు సరిగా ఉండవు. ఆరోగ్య భావం కూడా సంతృప్తికరంగా ఉండదు. వాణిజ్యావకాశం లభించి తప్పిపోవచ్చును. అధికారుల వల్ల ఇబ్బందులుంటాయి. రావలసిన బాకీలు, ఇస్తానన్న అప్పులు ఆలస్యం కావచ్చును. సన్నిహితుల మిమ్మలను చిక్కులలో నెట్టవచ్చును. విద్యాప్రగతి బాగుంటుంది.



## మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

కొన్నీ కొన్ని పనులు సమస్యలాగా తోస్తాయి. ఆర్థిక పరిస్థితి కొద్దిగా ఇబ్బందికరంగా ఉంటుంది. కుటుంబ సభ్యుల వల్ల ఖర్చులు పెరగక తప్పదు. కుటుంబ బంధువులతో విభేదాలు కలుగవచ్చును. ఉద్యోగులకు గుర్తింపు బాగుంటుంది. రావలసిన బాకీలు వాయిదాపడతాయి. రాజకీయంగా పలుకుబడి పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు, పెట్టుబడులందు, స్థిరాస్తులందు ఆదాయం పెరగడం, కొత్త వస్తువులు, వాహనాలు కొనడం, ఆశ్చర్యకరమైన వార్తలు వినడం జరుగుతుంది.

# జనవాణి

3వ పేజీ కొరవ

వంతుడైనా నాలుగైదుసార్లు నీళ్లు తాగుతారు. కాని మార్గ మధ్యమంలో వున్న కొళాయిల్లో నీళ్లు రావు. ఇక్కడే వున్న కొన్ని షాపుల్లో నీళ్ల బాటిల్ 15 రూపాయల లెక్కన అమ్ముతారు. ఎంత మంది పేదలు డబ్బు పెట్టికొని తాగ గలరు? వందల కోట్ల ఆదాయం పొందే తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గం ప్రజలకు కనీస వసతియైన మంచినీటి సౌకర్యం కల్పించడం బాధ్యత కాదా?

నెల్లూరు — సోలా జానకీదేవి

### ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు

A.T.A. No. 9/2000

మారెడ్డి పున్నారెడ్డి - అప్పిలెంట్
Vs.
శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానం rep. by its ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జి. నిడుమూరు, వగైరా - రెస్పాండెంట్లు

TO : R2 : చదలవాడ మల్లికార్జున రావు, s/o సుబ్బయ్య, పోతవరం, ఎస్.ఆర్. పాడు మండలం - అనువారికి

ఫై నుండిరు A.T.A. ఫై నుండిరు అప్పిలెంటు మీ మీద, మరియొకరి మీద దాఖలు చేయగా మీ సోదీసు నిమిత్తం 27.7.2001 తేదికి వాయిదా అయి వున్నది. సదరు విషయంపై మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్న యెడల సదరు తేది ఉదయం 10.00 గంటలకు ఫై కోర్టు వారి ఎదుట మీరుగాని, మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనేది. లేని యెడల మీ పరోక్షమున నిర్ణయించబడునని తెలుసుకోనేది.

తారీఖు : 27.7.2001

P. బాలిరెడ్డి

అప్పిలెంటు తరపు అడ్వకేటు, ఒంగోలు

## వెంకటేశ్వరపురం ప్రజల వెతలు

నెల్లూరు మునిసిపాలిటీ 1వ వార్డు పరిధిలోని వెంకటేశ్వరపురం ప్రాంత ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో సరైన రోడ్లు లేవు. మురుగు కాల్వలు లేకపోవడం వల్ల దోమలు పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజలను కుట్టిపెడుతున్నాయి. వీధిలైట్లు వెలగవు. పక్కనే పెన్నానది వున్నా కొళాయిల్లో నీళ్లు రాక ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. మునిసిపల్ అధికారులకు ఈ సమస్యల గూర్చి విన్నవించినా స్పందన లేదు.

నెల్లూరు — ఖైతాంధ్రా గౌస్‌మొహయుద్దీన్

## దటీజ్ జమీన్‌రైతు!

స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నట్లు 'జమీన్‌రైతు' మినహా ఏ దినపత్రిక వ్రాయలేదు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి 24 జడ్పీటిసి స్థానాలు రాబోతున్నాయని జమీన్‌రైతు చెప్పిన జోస్యం నిజమయ్యింది. ఏ ఏ స్థానాల్లో ఏ పార్టీ గెలుస్తుందని ప్రకటించారో ఆ స్థానాల్లో ఇటు కాంగ్రెస్, అటు తెలుగుదేశం గెల్చాయి. జిల్లా పరిషత్ పీఠం కూడా కాంగ్రెస్‌ను వరిస్తుందని ధైర్యంగా వ్రాసి జమీన్‌రైతు విశ్వసనీయ వార్తలు వ్రాయడంలో తనకు తిరుగులేదని మరోసారి నిరూపించుకొంది. ప్రజా సమస్యలతో పాటు ఎన్నో అవినీతికథలు, లోగుట్టు రాజకీయాలు బయటపెడుతున్న జమీన్‌రైతుకు అభినందనలు.

నెల్లూరు — ఎ.ఎస్.రాయలు

## కవి సార్వభౌముడు నాటకం బాగుంది

జమీన్‌రైతు చిత్ర సమీక్షకుడు గ్రిద్దలూరు గోపాలరావు వ్రాసిన 'కవిసార్వభౌముడు' నాటకం 14తేది దూరదర్శన్‌లో ప్రసారమయ్యింది. రచయిత శ్రీనాథుని కవితా జీవితాన్ని నాటకంలో బహురమ్యంగా తీర్చిదిద్దారు. సంభాషణలోని భాషాశైలి ప్రశంసనీయం. శ్రీనాథుని పాత్రధారి, జి.వేణుగోపాల్, పోతన పాత్రధారి అక్కరాజు రఘురామయ్యలు గొప్పగా నటించారు. పద్యాలు, భావయుక్తంగా కమ్మగా పాడారు. ఆరువందల ఏళ్లనాటి శ్రీనాథుని కవితాజీవితాన్ని చైతన్యవంతంగా జనరంజకంగా చూపిన దూరదర్శన్‌కు అభినందనలు.

నెల్లూరు — ఎ.రామ్మోహన్

## బాలాజీనగర్‌లో మంచినీటికై పాట్లు

బాలాజీనగర్‌లోని పాత భూగర్భ జల శాఖ ఆఫీసు వీధిలో ఒకే ఒక్క మునిసిపల్ కొళాయి వుంది. ఇందులో అంతంత మాత్రంగానే నీళ్లు వస్తున్నాయి. ఈ వీధిలో వున్న ప్రజలకు ఇది ఏ మాత్రం సరిపోవడం లేదు. స్వంత మోటార్లు, బోర్లుండేవారు కూడా భూమిలో నీరు ఇంకి పోయి ఈ కొళాయి మీదే ఆధారపడడంతో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ వీధిలో మరో కొళాయి వేయించేందుకు మునిసిపాలిటీ ప్రయత్నిస్తే బాగుంటుంది.

నెల్లూరు — ఎస్.వి.ఎస్. సత్యస్వరూప్

## ఇళ్ల మధ్య గ్యాస్ ఫిల్లింగ్

నెల్లూరుటౌన్‌లోని కొరడావీధి, కామాటివీధి, గిడ్డంగివీధి, కుక్కలగుంట ప్రాంతాల్లో ఇళ్ల మధ్యలో వంట గ్యాస్‌ను చిన్న చిన్న సిలిండర్లకు రీ ఫిల్లింగ్ చేస్తూ వ్యాపారాలు చేస్తున్నారు. వీటివల్ల ఈ ప్రాంతాల్లో కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయి. ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా ఫలితం కానరాలేదు. ఇళ్ల మధ్య గ్యాస్ రీ ఫిల్లింగ్ చేస్తే ఎలా?

నెల్లూరు — ఎ.సత్యనారాయణ

## తెలుగుదేశంకు తగినబుద్ధి చెప్పారు!

స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. నిత్యం అబద్ధాలు చెబుతూ, ఆచరణ సాధ్యంకాని వాగ్దానాలు చేసి ప్రజలను ఎంతో కాలం మోసపుచ్చలేరని ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుసుకుంటే మంచిది. తెలుగుదేశం పాలనలో పెచ్చుపెరిగిపోయిన విద్యుత్ ఛార్జీలు కట్టలేక సామాన్య ప్రజలు అల్లాడి పోతున్నారు. పండించిన పైర్లకు గిట్టుబాటు ధరలేక, ఉద్యోగాలు లేక, తినడానికి తిండిలేక ఎంతో మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఒక ప్రాజెక్ట్ కట్టకపోయినా రాష్ట్రానికి వేలకోట్ల అప్పులతో తాకట్టు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రచారం చేయకలేక పోయినా 10 జిల్లా పరిషత్‌లు సాధించారు. ఇకనుంచైనా కాంగ్రెస్ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తే భవిష్యత్తు బాగుంటుంది

నెల్లూరు — పంచిళ్లపల్లి అరుణామ్మ

## 50 ఏళ్లక్రితం

3వ పేజీ కొరవ

కూడా రాజీనామా ఇచ్చాడు. పార్లమెంటు సభ్యుడు బాలకృష్ణ శర్మ కూడా రాజీనామా ఇచ్చాడు. వీరి రాజీనామాలతో యుపిలో పెక్కు మంది రాజీనామా చేయవచ్చని ఊహిస్తున్నారు.

# నెల్లూరు సంగతులు

4వ పేజీ కొరవ

అల్లూరు, కోవూరుల పరిస్థితి మారి కాంగ్రెస్ అభ్యర్థుల ఆధిక్యం చివరి వరకు సాగి విజయలక్ష్మిని వరించింది. అల్లూరు టౌన్ సెగ్మెంట్లలో ఒక్క సెగ్మెంటులో కూడా తెలుగుదేశం అభ్యర్థులు గెలవక పోయినరికి ఓటమిని తీవ్రంచుకొన్న ఆ పార్టీ ఏజంట్లు, అభ్యర్థులు చల్లగా కౌంటింగ్ కేంద్రం నుంచి జారుకొన్నారు.

అల్లూరు కౌంటింగ్ కేంద్రంలోని ఒక బ్యాలెట్ బాక్స్‌లో దొరికిన చీటిలో ఓ ఓటరు ఇళ్లమంత్రి తాదాల ప్రభాకర రెడ్డిని తిట్టిపోశారు. 'మంత్రయ్యాక మళ్లీ ఐదేళ్లకు కనిపిస్తావనుకొన్నాను - మధ్య మధ్యలో అల్లూరుకు వచ్చావు. రైతు కుటుంబంలో పుట్టావు; కానీ రైతులకేమి మేలు చేశావు? నీళ్లు లేక పంట పోయి అల్లాడి పోయాం - నిన్ను ఆ దేవుడు కూడా క్షమించడని' కాపనార్థాలు పెట్టాడు. జిల్లా వికలాంగుల సేవా సంస్థ పేరిట వేసిన చీటీలో 'మేమూ మనుషులమే' రాజ్యాంగంలో కల్పించిన హక్కులను అమలు పరచండి. గౌరవించి ఆదరించండని ముద్రించి వుండింది.

కోవూరు-4 సెగ్మెంటు నుంచి పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి పెంచలయ్యను విజయలక్ష్మి ముందు వరించినా బొమ్మా బొరుసులో శని నెత్తికెక్కాడు. ఈ సెగ్మెంటులో ఇండిపెండెంట్ అభ్యర్థి పెంచలయ్యకు 494 ఓట్లు, దేశం అభ్యర్థి వరనాథ్‌కు 493 ఓట్లువచ్చాయి. దేశం అభ్యర్థి రీ కౌంటింగ్‌ను కోరగా, రీకౌంటింగ్‌లో ఇరువురికి 493 ఓట్లు వచ్చాయి. ఎన్నికల అధికారి రూపాయి నాణెం తిసుకొని బొమ్మా - బొరుసు వేయగా అదృష్ట దేవత దేశం అభ్యర్థి సజ్జా హరనాథ్‌ను వరించింది. ఈ కౌంటింగ్ కేంద్రంలో మొదట అల్లూరు, కొడవలూరు తర్వాత కోవూరు, విడవ లూరు మండలాల లెక్కింపు పూర్తయ్యింది. నువ్వా - నేనా అన్నట్లు పోటీలు సాగినా చిన్నపాటి గొడవ కూడా ఈ కౌంటింగ్ కేంద్రంలో జరగలేదు.

## ఐదు నెలలుగా జీతాలు లేవు!

సాంఘిక సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న 45 ఉద్యోగులకు గత ఐదు నెలలుగా జీతాలు లేకపోవడం వల్ల లబోదిబో మంటున్నారు. శాఖలో పనిచేసే సిబ్బందికి మంజూరైన నిర్మాణ పనుల మీద వచ్చే 12శాతం పి.ఎస్, ఎం.ఎస్, మరియు టి అండ్ పి ఛార్జీల ద్వారా జీతాలు తీసుకొనేవారు. ఈ శాఖ నేతృత్వంలో ఎస్.సి, ఎస్.టి, బిసి హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్, అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ భవనాలు, కమ్యూనిటి హాళ్లు, దోబీ ఘాట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఎత్తిపోతల పథకాలు, పాలిటెక్నిక్ భవనాలు, కళ్యాణ మండపాలు కట్టేవారు. ఈ మధ్య నిర్మాణ పనులను ప్రభుత్వం తగ్గించింది. దీనికి తోడు కొన్ని పనులను పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి శాఖలకు బదలీ చేసింది. దీనివల్ల పనులు లేక జీతాలు తీసుకొనే అవకాశమే లేకుండా పోయింది. దీంతో తమ కుటుంబాలు అప్పుల పాలయ్యాయని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా జీతం ఇచ్చే ఏర్పాటు చేయడంతో పాటు ఐదు నెలల జీతాలను వెంటనే చెల్లించే చర్యలు ప్రభుత్వం చేపడితే బాగుంటుంది.

# మూసపాత్రలు

13వ పేజీ కొరవ

చెప్పింది. కాని 'అమ్మోరు' సినిమా చూస్తున్నప్పుడు ఏడుపొచ్చేసింది. అదేమిటి అదంతా నటనేకదా.. తురుగు అంటూ సముదాయించలేక అమ్మ చాలా ఇబ్బంది పడింది. ఇలా జరగడం నా సినిమా కెరీర్‌లో అదే మొదటిసారి. ఇన్‌వాల్వ్ అయి చేసే అవకాశాన్ని కొన్ని పాత్రలే కల్పిస్తాయి. ఇందుకు ఆ పాత్ర చుట్టూ అల్లిన సన్నివేశాలు, మిగతా పాత్రలూ కథని నడిపించే తీరు, రీ రికార్డింగ్... అన్నీ కుదరాలి. అలా కుదిరితేనే సినిమా హిట్టవుతుందంది.

# జోస్యం

2వ పేజీ కొరవ

వెదజల్లి ఓట్లు కొనుగోలు చేసినా జిప ఛైర్మన్ పదవి మాత్రం వారికి దక్కే అవకాశం లేదని ఘంటాపథంగా ప్రకటించాము; కేవలం 20 స్థానాల సంఖ్య దగ్గర నిల్చిపోయారు వారు! జిప ఛైర్మన్ పదవి అందని ద్రాని పండుగా మారిపోయింది సైకిల్ వీరులకు!

# దోమలు

4వ పేజీ కొరవ

పట్టణ ప్రజలు నెలసరి దోమలు పారద్రోలేందుకు వాడే టార్టాయిస్, జెట్లు, ఆల్‌ఔట్ల వంటి ఉత్పత్తులు కొనేందుకు నెలనెలా కోటి 25లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు ఒక సర్వేలో తేలింది. అంటే దోమలు తమ దరి చేరకుండా నెల్లూరు నగర పౌరులు సంవత్సరానికి 17కోట్లు వెచ్చిస్తున్నారన్నమాట. ఇంత పెద్ద మొత్తంలో ప్రజలు దోమల నివారణకు డబ్బులు ఖర్చుపెడుతున్నా ప్రజలకు మున్సిపాలిటీ పన్ను పోటు మాత్రం తగ్గడం లేదు. రాష్ట్రంలోని మిగతా పట్టణాలతో పోల్చుకొంటే నెల్లూరుటౌన్‌లోని చాలా ప్రాంతాల్లో డ్రైనేజి సౌకర్యం వుంది. కాని ఇది కొన్ని చోట్ల అస్తవ్యస్థంగా తయారైతే, మరికొన్ని చోట్ల వారానికోసారైనా శుభ్రపరిచే నాధుడు లేకపోవడం వల్ల ఇవి దోమల ఉత్పత్తి కేంద్రాలయ్యాయి. నెల్లూరు మునిసిపాలిటీ ప్రజారోగ్య సిబ్బంది జీతాలు, ప్రజలు దోమల నిర్మూలన బిళ్లలు కొంటున్న బడ్జెట్ సంవత్సరానికి 25కోట్లు దాటి పోతోంది. వాస్తవంగా సంవత్సరానికి మూడు, నాలుగు కోట్లు ఖర్చుపెట్టే కార్యాచరణ పథకం రూపొందించి, ఇందులో ప్రజలను భాగస్వాములను చేస్తే దోమల పోరు తగ్గి నెల్లూరు ప్రజలు రాత్రుళ్లు హాయిగా నిద్రపోతారు. నిత్యం జగడాలతో మునిగితేలుతున్న మునిసిపల్ నేతలు దోమల నిర్మూలన విషయమై ఎప్పుడు దృష్టి సారిస్తారో?

# సినిమా

13వ పేజీ కొరవ

హక్కులు కొనడానికి నా దగ్గరకు వచ్చినప్పుడు కాళ్లకు చెప్పులు కూడా లేవు. ఆయన వెంటనే డబ్బులిస్తానంటే ఆ సినిమా రైట్స్ ఇచ్చేశాను. ఆ చిత్రం మలయాళంలో బాగా ఆడింది. తెలుగులో మాత్రం నాకు నష్టాలు మిగిల్చింది. పాజీ ఆ ఒక్క చిత్రంతో భాగ్యవంతుడై పోయారు. ఇప్పుడు పాజీ మళయాళంలో పెద్ద నిర్మాతగా మారి మోహల్ లాల్‌తో సినిమాలు తీస్తున్నట్లు చెప్పుకొచ్చారు. దేశ ద్రోహులు సినిమా తీసి భానుచందర్ ఆర్థికంగా దెబ్బతిన్న సంగతి పాఠకులకు విదితమే.

# టెంపరరీ

4వ పేజీ కొరవ

కంప్యూటర్‌లో కొన్ని మార్పులను జూతుల యజమానులు చేసిపెట్టుకొని వున్నారు. లోకల్ కాల్‌కు ముక్కు పిండి రెండు రూపాయలు వసూలు చేసి

## మండల స్థానాల ఫలితాలు

జిల్లాలోని 553 మండల ప్రాదేశిక నియోజక వర్గాల్లో 530 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 22 చోట ఎన్నిక ఏకగ్రీవమైంది. కొడలూరు మండలం మరుపూరు గ్రామం ఎస్సీలకు స్థానికి ఎవరూ నామినేషన్ వేయక పోవడం వల్ల ఎన్నిక జరగలేదు. ఎన్నికలు జరిగిన వాటిలో తెలుగుదేశం 258, కాంగ్రెస్ 248, బిజెపి 20, సిపిఎం 13, సిపిఐ 2, స్వతంత్రులు 11 చోట్ల విజయం పొందారు. మండలాల వారీగా ఆ వివరాలు దిగువపొందుపర్చాం.

| మండలం | మొత్తం స్థానాలు | తెలుగుదేశం | కాంగ్రెస్ | బిజెపి | సిపిఎం | సిపిఐ | స్వతంత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| సీతారాంపురం | 6 | 2 | 4 | | | | |
| ఉదయగిరి | 9 | 3 | 6 | | | | |
| వరికుంటపాడు | 8 | 7 | 1 | | | | |
| దుత్తలూరు | 7 | 6 | 1 | | | | |
| మర్రిపాడు | 11 | 7 | 4 | | | | |
| వింజమూరు | 9 | 4 | 5 | | | | |
| కలిగిరి | 11 | 6 | 4 | 1 | | | |
| కొండాపురం | 10 | 9 | 1 | | | | |
| కావలి | 15 | 6 | 9 | | | | |
| జలదంకి | 11 | 6 | 4 | | | | 1 |
| బోగోలు | 14 | 8 | 5 | | 1 | | |
| కోవూరు | 19 | 8 | 8 | 3 | | | |
| కొడవలూరు | 12 | 5 | 5 | | 1 | | 1 |
| విడవలూరు | 12 | 6 | 3 | | 3 | | |
| దగదర్తి | 10 | 4 | 6 | | | | |
| అల్లూరు | 14 | 5 | 9 | | | | |
| బుచ్చిరెడ్డిపాళెం | 18 | 8 | 4 | 4 | 2 | | |
| సంగం | 11 | 4 | 4 | 2 | 1 | | |
| ఆత్మకూరు | 15 | 8 | 5 | | 1 | | 1 |
| ఎ.ఎస్.పేట | 9 | 6 | 3 | | | | |
| అనంతసాగరం | 11 | 3 | 8 | | | | |
| ఇందుకూరుపేట | 15 | 9 | 4 | 1 | | | 1 |
| తోటపల్లిగూడూరు | 13 | 7 | 1 | 3 | 1 | | 1 |
| నెల్లూరు | 22 | 5 | 11 | | 2 | 2 | 2 |
| వెంకటాచలం | 14 | 7 | 6 | 1 | | | |
| ముత్తుకూరు | 12 | 4 | 7 | | 1 | | |
| పొదలకూరు | 16 | 5 | 10 | | | | |
| చేజర్ల | 9 | 5 | 4 | | | | |
| కలువాయి | 12 | 8 | 3 | 1 | | | |
| రాపూరు | 12 | 5 | 7 | | | | |
| సైదాపురం | 12 | 4 | 8 | | | | |
| గూడూరు | 13 | 4 | 7 | 1 | | | 1 |
| మనుబోలు | 9 | 5 | 4 | | | | |
| చిల్లకూరు | 12 | 7 | 5 | | | | |
| వాకాడు | 9 | 4 | 5 | | | | |
| కోట | 13 | 6 | 7 | | | | |
| చిట్టమూరు | 10 | 4 | 6 | | | | |
| నాయుడుపేట | 17 | 6 | 7 | 3 | | | 1 |
| పెళ్లకూరు | 9 | 1 | 7 | | | | 1 |
| ఓజిలి | 9 | 7 | 2 | | | | |
| సూళూరుపేట | 16 | 6 | 10 | | | | |
| దొరవారిసత్రం | 9 | 6 | 3 | | | | |
| తడ | 11 | 6 | 4 | | | | 1 |
| వెంకటగిరి | 18 | 8 | 10 | | | | |
| బాలాయపల్లి | 9 | 3 | 6 | | | | |
| డక్కిలి | 10 | 5 | 5 | | | | |

ఓలిఫోన్ బూతుల యజమానులు లాభపడుతున్నారు. దూర ప్రాంతాలకు ఫోన్లు చేసినప్పుడు పల్స్ రేటింగ్ ఎక్కువగా వచ్చేటట్లు ఓలిఫోన్ బూతుల వాళ్లు కంప్యూటర్లలో చేసిపెట్టడం వల్ల వినియోగదారులు పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. పలు ఓలిఫోన్ బూతుల్లో ఉపయోగిస్తున్న పాత కంప్యూటర్ల వల్ల ఇబ్బడి ముబ్బడిగా బిల్లులొస్తున్నాయి. నిరక్షరాస్యులను ఐసింగ్‌లు పేర బూతుల్లోని వాచ్యు గర్ల్స్ మోసగిస్తున్నారు. 200 కిలోమీటర్ల మేర లోకల్ కాల్ చేసుకొనే వరుసలోనే ఓలిఫోన్ బూతుల్లో ఎస్టీడి కోడ్ మీది ఫోన్లు చేయాల్సి వస్తున్నది. దీనికి తోడు ఛార్జీల పెరుగుదల వున్న బూతుల్లో బిల్లుతోపాటు సర్వీసు ఛార్జి పేరిట పేజికి 15 రూపాయలు నిలబెట్టి వసూలు చేస్తున్నారు. ఓలిఫోన్ బూతుల మేనేజర్‌గా గోపి వున్న సమయంలో పబ్లిక్ ఓలిఫోన్ బూతులను ఆకస్మికంగా తనిఖీ చేయడం వల్ల కాసింత భయం వుండేది. ఇప్పటి జిఎం సుబ్బారావు ఫిర్యాదుల విషయాన్ని అసలు పట్టించుకోక పోవడం వల్ల పబ్లిక్ బూతుల వారు ఆడిందే ఆట పాడిందే పాటగా వుంది.


**In the Court of the Senior Civil Judge, Nellore**

E.P.No. 32/99 O.S.No.263/92

Chaluvadi Venkateswara Rao...DHr.

Vs.

Gaddam Srinivasulu Reddy ... JDr.

ఈ క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై నుండరు డిక్రీ దారీకి గాను పై కోర్టులో 9.8.2001 తేదిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోగా బహిరంగ వేలము వేయుదురు. ఇష్టం వున్నవారు పాల్గొనవచ్చును.

**షెడ్యూలు**

Nellore Registration District in Nellore Sub Registration, Nellore Town, Srinivasa Agraharam in Municipal Ward No. 16, D.No. 1888, Opposite to Millenium Sub-Station, Asst. No. 15083, vacant site covering 36 Ankanams and 63 sq.ft. wherein 16 ankanams covering terraced house bounded on East: Road, South: House of Vemareddy Venkareddy, West: Plot and House of Madala Venkata Subbaiah and Motupothula Ankamma, North: House of Pallamreddy Vimalamma in the above mentioned boundaires out of an Extent of 78 ankanams, site covering 36 ankanams and 63 sq.ft. where in Terraced house covering 16 ankanams with doors and windows, fixtures and fittings and with all easementary rights appurtenant thereto.

DHr. Value : Rs.2,00,000/-

Ameen's Value: Rs.7,00,000/-

**P. SURENDRA,** B.Com.,B.L.,

Advocate for DHr., Nellore



సింహపురి శ్రోతలకు సుమధుర సంగీత సుమహారంగా...
నాటి... నేటి... మేటి... సినీ గీతాల మేలిమి ముత్యాలహారంగా...
తేనెలొలికే పాటలతో... మధురిమలొలికించే గానాలతో ...
వీనులవిందు చేయడానికి... మీ ముందుకు వస్తోంది.

**స్వరలహరి ఆర్కెస్ట్రా**

వివాహాది శుభకార్యాలకు, పండుగలకు, పర్వదినాలకు వీనులవిందైన పాటకచ్చేరిలకు సంప్రదించండి.

**కూరపాటి నాగేంద్రకుమార్,** B.Sc., (సినీ గాయకులు)

10/591, రంగనాయకులపేట, నెల్లూరు-1, ఫోన్: 335216

Registered : RN 1156 / 57



# సంస్మరణ



మాకు ఆదర్శమూర్తులైన మా తండ్రిగారు

## శ్రీ గునుపాటి శ్రీనివాసులురెడ్డి

ఛేర్మన్, గ్రాండ్ కాకతీయ హోటల్, హైదరాబాద్

**స్వర్గస్తులై నాలుగు సంవత్సరాలైన సందర్భంగా**
**వారి ఆత్మకు శాంతి కలిగించమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.**

కుమారుడు

**గునుపాటి శివకుమార్ రెడ్డి**

మరియు

**కుటుంబ సభ్యులు**

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 0861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.